శాసనసభ
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ
TELANGANA SHASANA SABHA
తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 206 | ఎడిటర్ పాలగోని రాజేష్ | 09 గురువారం జనవరి 2025 | పేజీలు 8 వెల 4



# ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు

**కేసులు అసలు సమస్యే కాదు- న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా**
**రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి- బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు**

హైదరాబాద్,జనవరి8( ): కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను' అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మెత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు.

3





## సిఎం రేవంత్‌తో పుల్లెల గోపీచంద్ భేటీ

**క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ**

హైదరాబాద్,జనవరి8
సిఎం రేవంత్ రెడ్డిని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్పోర్ట్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని గోపీచంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభ పరిణామని గోపీచంద్ అభిప్రాయపడ్డారు. క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ తెలిపారు.

## నేడు ఒడిషా పర్యనటకు ప్రధాని మోడీ

విశాఖపట్నం,జనవరి8 ): ప్రధాని తర్వాత పర్యటనలో భాగంగా రెండోరోజు గురువారం ఉదయం 10 గంటలకు భువనేశ్వర్‌లో 18వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రారంభించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, సుస్థిర భవిష్యత్తును ప్రోత్సహించే ప్రయత్నానికి మరో ముఖ్యమైన ముందడుగు వేయనున్నారు. ప్రవాసీ భారతీయ దివస్ అనేది భారత ప్రభుత్వం ఫ్లాగ్‌షిప్ ఈవెంట్. ఇది విదేశీయులు, భారతీయులతో కనెక్ట్ అవ్వడానికి, ఒకరితో ఒకరు పరస్పరం సంభాషించడానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుంది. ఒడిశా ప్రభుత్వ భాగస్వామ్యంతో 18వ ప్రవాసీ భారతీయ దివస్ కాన్ఫరెన్స్ భువనేశ్వర్‌లో జనవరి 8 నుంచి 10, వరకు జరుగుతోంది. ఈ ప్రవాసీ భారతీయ దివస్ కాన్ఫరెన్స్ థీమ్ 'అభివృద్ధి చెందిన భారతదేశానికి విదేశీ భారతీయుల సహకారం' అవసరం. కాన్ఫరెన్స్‌కు హాజరయ్యేందుకు 50కి పైగా వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో ఎన్ఆర్ఐలు హాజరవుతున్నారు.






## ప్రాణాలు కాపాడే పోలీసులకే రక్షణ లేదు

-రిటైర్మెంట్ ఉద్యోగులకు శాపంగా కాంగ్రెస్ : హరీశ్‌రావు

5

## వ్యాపార దృష్టితో చూడొద్దు

ప్రైవేట్ విద్యాసంస్థలకు మంత్రి పొన్నం హితవు



6

## కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

**లాయర్‌తో విచారణ కుదరదన్న ధర్మాసనం**
**కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి**
**ఎసిబి విచారణకు సహకరించాలని సూచన**





హైదరాబాద్,జనవరి8 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఎసిబి విచారణలో లాయర్‌ను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జే రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు. కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి.. విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

## స్పేస్ నిర్మాణానికి ప్రధాని గ్రీన్ సిగ్నల్

-: ఇస్రో కొత్త చీఫ్



3

## సంపాదకీయం

# రేషన్ బియ్యం అక్రమాలపై చర్యలేవీ !

బుధవారం 8-1-2025

పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన రూపాయికే కిలోబియ్యం పథకం పందికొక్కుల పాలవుతోంది. ఇదంతా పెద్ద మాఫియాగా మారింది. బియ్యం మొత్తం విదేవాలకు తరలుతున్నాయి. కొందరు అధికారులు, రాజకీయ నేతలు కలసి దీనిని బడా వ్యాపారంగా మార్చేశారు. రూపాయికే కిలో బియ్యం పథకంలో లోపాలు కళ్లకు కనిపిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కావాలనే అచేతనంగా ఉండిపోయాయి. పథకం దుర్వినియోగం అవుతున్నా పట్టించుకోవడం లేదు. 42 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయలుగా ఉన్న బియ్యాన్ని తలకుమాసిన నేతలు అధికారంలోకి వచ్చి..కిలో రూపాయి చేశారు. ఇప్పటికే జనాభాలో 80శాతం మందికి ఈ బియ్యం ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయినా ఇంకా కొత్తగా రేషన్ కార్డుల డిమాండ్ పుట్టుకొస్తోంది. పాతవాటిలో అక్రమాలను అరికట్టి, బియ్యం ధరలు పెంచి పక్కాగా పథకాన్ని అమలు చేయాల్సిన ఇరు రాష్ట్రాల సిఎంలు ఇంకా ప్రజలను మభ్య పెడుతున్నారు. వేలకోట్లు దుర్వినియోగం అవుతున్న ప్రజాధనానికి ఎవరు బాధ్యులు అన్నది చెప్పడం లేదు. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నుల డబ్బులను ఇష్టారీతిన వృధా చేయడమేనా పాలకుల పని అని ప్రజలు నిలదీయాల్సి ఉంది. ఇకపోతే ఎపిలో పేదల బియ్యం పూర్తిగా పక్కదారి పట్టాయి. రాష్ట్రంలో పేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యం టన్నుల కొద్దీ అక్రమంగా విదేశాలకు తరలించిన తీరు బయటపడ్డా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఇందుకు ప్రతిపక్ష వైసిపి కారణమని టిడిపి కూటమి ఆరోపిస్తుంటే, మీరే కారణమని వైసిపి నేతలు టిడిపి, జనసేన నేతలను విమర్శిస్తున్నారు. ఈ పరస్పర విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారు. లక్షల టన్నుల బియ్యాన్ని కొన్నేళ్ళుగా యథేచ్ఛగా తరలిస్తూ వచ్చారు. అసలు దోషులు బయట పడకుండా పేదల బియ్యాన్ని పెద్దలు గద్దల్లా ఎగరేసుకు పోయారు. తెలంగాణలో సైతం ఇలాంటి దోపిడీ జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. ఓట్లమీద ఉన్న శ్రద్ధ అక్రమాలను అరికట్టడంలో కనిపించడం లేదు. ప్రజా పంపిణీ ద్వారా పేదలకు అందుతున్న బియ్యం అసలు పేదలకు అందడం లేదన్నది అక్షర సత్యం. ఈ బియ్యం ఆటో, లారీల స్థాయి దాటి ఓడల వరకు చేరిందని రుజువయ్యింది. బియ్యం పథకం పంపిణీ కార్యక్రమం కేంద్రానిదని, ప్రతి స్టోర్ దగ్గర మోడీ ఫోటో పెట్టాలని తెలంగాణ, ఆంధ్రలో పెద్ద యాగీ చేసిన కేంద్ర మంత్రులు, బిజెపి పెద్దలు అక్రమ బియ్యం తరలింపు విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఎందుకు దీనిపై చర్యలకు ఉపక్రమించడం లేదు. అన్ని రకాల సబ్సిడీ పథకాలను రద్దు చేసి సమీక్షించాలి. నిజమైన పేదలను గుర్తించాలి. దుబారా పథకాలకు కాలం చెల్లిందన్న విధంగా కళ్లెం వేయాలి. నగదు బదిలీ పథకాల అమలుపై సమీక్షించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఓట్లు ముడిపడి వున్నందున దీనిని సమీక్షించడం సాధ్యం కావడంలేదు. పేదలు రేషన్ బియ్యం ఎందుకు అమ్ముకుంటారన్న చర్చ చేయాలి. బహిరంగ మార్కెట్‌లో కనీసం 40లుగా ఉన్న బియ్యం ఇప్పుడు రూపాయికే దక్కితే అవి పెద్ద వ్యాపార వస్తువుగా మారింది. ఓడలకు ఎక్కించగలిగినంత బియ్యం అమ్మగలగడం ఇందుకు నిదర్శనం. ఎపిలో గత ఐదేళ్ళలో 1.31 కోట్ల టన్నుల రేషన్ బియ్యం దేశం దాటి విదేశాలకు వెళ్లిందని టిడిపి కూటమి ప్రభుత్వం విమర్శిస్తున్నది. కాకినాడ ఓడరేవులో సిద్ధంగా వున్న ఓడను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనిఖీ చేసి సీజ్ చేయమని ఆదేశించారు. విశాఖపట్నం ఓడరేవులో రాష్ట్ర సివిల్ సప్లరు శాఖ మంత్రి ఇలాగే ఓ ఓడను తనిఖీ చేసి అందులో వున్న బియ్యం పేదల బియ్యమేనని ప్రకటించారు. ఇక తెలంగాణలో ఎంత దోచకున్నారో కిక్కురుమనడం లేదు. ఒకవైపు తిండి లేక పేదలు అల్లాడుతుంటే ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్న బియ్యం దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాల్సిందే. అధికార పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అనర్హులకు రేషన్ కార్డులు ఇవ్వడంవల్ల, అందులో ఎక్కువ మంది బియ్యం అమ్ముకునే వారు వుండే అవకాశం ఉంది. కానీ అత్యధిక పేదలు రేషన్ బియ్యంతోనే నెలలో కొద్ది రోజులైనా కడుపు నింపుకుంటున్నారు. ఇలా అక్రమాలను పక్కన పెట్టి సన్న బియ్యం ఇస్తామని ఒకరు, నాణ్యమైన బియ్యం ఇస్తామని మరొకరు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత...బియ్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. రేషన్ కార్డులకు ఇస్తున్న బియ్యానికి కిలో రూ.43.50 ఖర్చు అవుతుందని ప్రభుత్వం చెబుతున్నది. ఇంత ఖర్చు చేసినా పేదలకు మంచి బియ్యం ఎందుకు ఇవ్వలేకపోతున్నారన్నది కూడా ప్రశ్నే. ధాన్యం సేకరణ నుండే పాలకులు,ఉన్నతాధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. రీసైక్లింగ్‌కు పాల్పడుతున్నారు. నివాస ప్రాంతాల్లో స్టోర్ల ద్వారా పంపిణీ కావాల్సిన బియ్యాన్ని నేరుగా ఇతర రాష్ట్రాలకు తరలించి నాయకులు అప్పనంగా సంపాదించుకుంటున్నారు. గ్రామాల వారీగా కార్డులు ఉన్నవారి వివరాలు సేకరించి, అందులో పేదలు ఎంతమందన్నది గుర్తించాలి. నిజమైన పేదలకే బియ్యం అందాలి. బియ్యం ధరలను కూడా సవరించాలి. అప్పుడే ఈ పథకంలో అక్రమాలను నిరోధించగలం.ప్రజా పంపిణీలో అక్రమాలను అరికట్టాలి. దోషులు ఎంతటి వారైనాసరే కఠినంగా శిక్షించాలి. అదే సమయంలో నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా అసలు సిసలు పేదలకు అందించాలి.సార్వత్రిక ప్రజా పంపిణీ అమలు కొరకు ఉద్యమించాలి. అయితే పేదలు ఎవరన్నది కూడా నిర్వచించాలి. ఇన్నేళ్లుగా వారు పేదలుగానే ఎందుకు మగ్గుతున్నారో అధ్యయనం చేయాలి. ఇన్నేళ్లుగా పథకాలు వారికి అందుతున్నా ఎందుకు పేదరికం నుంచి బయటపడడం లేదో కూడా అధ్యయనం చేయాలి. ప్రభుత్వాలు కేవలం ప్రేక్షకపాత్రను వదిలి పనిచేయాలి.

# నీరుగారుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం

న్యూఢిల్లీ,జనవరి8 : పజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం నీరుగారింది. ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా పేదరికం మాత్రం తగ్గడం లేదు. ఏటికేడు ఉచిత పథకాల రూపకల్పన దీనిని సూచిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతో జనం మోసపోతున్నారు. పేదరికం పెరగడంతో రక్తహీనత, తల్లీబిడ్డల మరణాలు పెరిగిపోయాయి. దీంతో జాతీయ ఆహార భద్రత చట్టం ద్వారా గ్రామీణ జనాభాలో 75 శాతం, పట్టణ జనాభాలో 50 శాతం మందికి సబ్సిడీ ధాన్యం అందివ్వాలని కేంద్రం నిర్ణయించింది. కరోనా సమయంలో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 2020 జనవరి 1నుండి ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఇంత కాలంగా ఆహార ధాన్యాల సబ్సిడీ అందిస్తున్న పేదరికం, ఆకలి బాధలు తగ్గకపోగా పెరిగాయి. ప్రపంచ ఆకలి సూచికలో 156 దేశాల్లో మన దేశం 110వ స్థానంలో ఉంది. సార్వత్రిక ప్రజా పంపిణీ విధానం అమలు చేయడం దీనికి కీలక పరిష్కారం అని సూచనలు వస్తున్నా కేంద్రం పెడచెవిన పెడుతోంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ ప్రభుత్వం తమ వ్యాపార, కంపెనీల ప్రయోజనాల కోసం ఆహార పంటల సాగును తగ్గించి, వాణిజ్య పంటలను బలవంతాన అమలు చేయించారు. చరిత్రలో ఎన్నడూ ఎరగని ఆకలి, కరువులతో కోట్ల మంది భారతీయులు చనిపోయారు. స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం ఆహార పంటల అభివృద్ధికి కొన్ని చర్యలు చేపట్టినా, ప్రజల ఆకలి బాధలను తీర్చలేకపోయింది. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు 1960వ దశకంలో చైనా, పాకిస్తాన్‌లతో వచ్చిన యుద్ధాలు ఆహారధాన్యాల సమస్యను మరింత తీవ్రం చేశాయి. తిండిగింజల కొరత పెరిగింది. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ఆవిర్భవించింది. 1964లో ఆహారధాన్యాల కమిటీని ఏర్పాటు చేసి ఒకవైపు ఆహారధాన్యాల ధరల పెరుగుదలను, అక్రమ నిల్వలను అరికట్టడం, మరోవైపు పేదలకు తక్కువ ధరకు ఆహారధాన్యాలు అందించడం ప్రారంభించారు. హరిత విప్లవం తర్వాత 1970-80 మధ్య గిరిజన ప్రాంత ప్రజలకు, క్రమంగా గ్రామ, పట్టణ పేదలకు విస్తరించారు. 1992 జూన్ నుండి పునరుద్ధరించబడిన ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కరువు పీడిత ప్రాంతాలు, గిరిజన, ఎడారి ఉన్న 1775 ప్రాంతాల్లో ఈ పథకం ద్వారా బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందించారు. 1977 నుండి లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ ఆహార ధాన్యాలు అందించారు. దారిద్య రేఖకు దిగువన ఉన్న వారికి కుటుంబానికి 20 కిలోల చొప్పున బియ్యం, పేదల్లో మరింత పేదరికంలో వున్న వారికి 2002 నుండి అంత్యోదయ అన్న యోజన పథకం ద్వారా కటుంబానికి 35 కిలోలు ఇచ్చారు. ఎన్.టి.రామరావు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన రేషన్ బియ్యం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ పథకాన్ని రద్దు చేయాలని ప్రయ త్నించిన కాంగ్రెసు తర్వాతి కాలంలో రూపాయికే కిలో బియ్యం హామీ ఇవ్వాల్సి వచ్చింది. చంద్రబాబు ఈ బియ్యం పథకాన్ని కుదించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. . వైసిపి పాలనలో ఇంటి వద్దకే బియ్యం అందించాల్సి వచ్చింది. ఇంత చేసినా రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 54 శాతం మందికి మాత్రమే రేషన్ బియ్యం అందుతుంది. 2020 జనాభా ఆధారంగా చూస్తే 50 శాతం మందికి మాత్రమే అందుతుంది. బియ్యంతో పాటు, చక్కెర, కందిపప్పు, ఆయిల్, కిరోసిన్ లాంటి సరుకులు ఇవ్వాల్సి వుండగా బియ్యం మాత్రమే పంపిణీ అవుతుంది. పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఉపాధితో జనం అల్లాడిపోతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని చెబుతున్న పాలకులు పేదలకు అవసరమైన కనీస నిత్యావసర సరుకులను మాత్రం ప్రజా పంపిణీ ద్వారా అందించడం లేదు. లక్షల టన్నుల ధాన్యం భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో మగ్గిపోతున్న పేదలకు ఎందుకు పంచడం లేదని సుప్రీంకోర్టు ప్రశ్నించిన తర్వాత కూడా పాలకుల తీరు మారలేదు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రాయితీలు ఇస్తున్న మోడీ ప్రభుత్వం రైతులను గట్టెక్కించే ప్రయత్నాలు చేయడం లేదు. దేశానికి సరిపడా తిండిగింజలు ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించడం లేదు. దేశ ఆహార భద్రతలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎఫ్‌సిఐ గోడౌన్లను మూసివేయడం లేదా ప్రైవేటీకరించడం ఈ ప్రభుత్వ విధానంగా కనిపిస్తోంది.గత 13 సంవత్సరాలుగా జనాభా లెక్కలు సేకరించకుండా 2011 లెక్కల ఆధారంగానే ప్రస్తుత ప్రజా పంపిణీ అమలు చేస్తున్నారు. ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు అంటూ ఈ పథకాన్ని కుదించడానికి అనేక ప్రయత్నాలు కేంద్రం చేస్తోంది. 2013-14లో ఆహార సబ్సిడీ కోసం దేశ స్థూల జాతీయోత్పత్తిలో 0.8 శాతం ఖర్చు చేస్తుండగా, 2019-20లో 0.5 శాతానికి తగ్గించివేశారు. కరోనా సమయంలో అనివార్యంగా 2021-22లో 1.2 శాతానికి పెంచి ఆ తర్వాత 2023-24లో 0.7 శాతానికి తగ్గించివేశారు. ఎఫ్.సి.ఐ ద్వారా ఇస్తున్న సబ్సిడీకి 2021-22లో రూ.2,08,929 కోట్లు కేటాయించగా, 2023-24లో రూ. 1,37,207 కోట్లు మాత్రమే కేటాయించింది. దీనివల్ల బియ్యం, గోధుమల సేకరణ తగ్గింది. 2015-16లో 342.18 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించగా, 2022-23లో 434.83 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారు. ఇదే కాలంలో గోధుమల సేకరణ 57 శాతం తగ్గింది. ఇవన్నీ సమీక్షించి పక్కాగా పథకాలను అమలు చేయాల్సిన సమయం ఇది.

# తిరుమలలో పూర్తికావచ్చిన వైకుఠ ఏకాదశి ఏర్పాట్లు

## పదిరోజులపాటు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం

## మహాకుంభమేళాలలో తిరుమల నమూనా ఆలయం

తిరుమల,జనవరి8(:

తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. ఇలవైకుంఠం తిరుమలలో ఏటా వైకుంఠ ఏకాదశికి భారీగా భక్తులు తరలివస్తారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా 10 రోజులపాటు వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచుతామని, అందుకు తగిన భద్రతా చర్యలు చేపట్టామని టిటిడి ఈఓ శ్యామలా రావు ప్రకటించారు. మహాకుంభమేళలో టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగనుందని తెలిపారు. 2.89 ఎకరాల భూమి కుంభమేళా లో కేటాయించారని, అక్కడ నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. శ్రీవారి ఆలయంలో జరిగే అన్నీ సేవలు, కైంకర్యాలు నమూనా ఆలయంలో నిర్వహిస్తామన్నారు. జనవరి 18, 26.. ఫిబ్రవరి 3, 26 తేదిలలో కళ్యాణోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. తిరుమల నుండి కుంభమేళాకి కళ్యాణ రథం ప్రారంభించారు. ఇకపోతే వైకుంఠ ద్వార దర్శన టికెట్లు ఉన్న వారికే పది రోజుల పాటు దర్శనం, టికెట్లు లేకుంటే దర్శనం లేదు అని స్పష్టం చేశారు. పది రోజుల్లో 7 లక్షలమంది దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 9 న సర్వదర్శన టికెట్లు జారీ నిలిపివేస్తున్నామని తెలిపారు. సిఫార్సు లేఖలు రద్దు చేశామన్నారు. వసతి ఎవరు ముందు వస్తే వారికే కేటాయిస్తామని చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 10న ఉదయం 4:30 గంటలకు విఐపీ దర్శనం ఉందన్నారు. 8:30 గంటలకు సామాన్య భక్తులు దర్శనం ఉంటుందన్నారు. ఏకాదశి నాడు స్వర్ణ రథం ఊరేగింపు ఉంటుందన్నారు. 12 గంటలకు వాహన మండపంలో భక్తులు కోసం ఉత్సవమూర్తు లుంటారని తెలిపారు. ద్వాదశి నాడు శ్రీవారి పుష్కరిణి లో చక్రస్నానం ఉంటుందన్నారు. 9వ తేది ఉదయం 5 గంటలకు తిరుమల తిరుపతి లో 94 కౌంటర్ లో టోకెన్ లు కేటాయిస్తున్నామన్నారు. 10, 11, 12 తేదిలకు 9 తేది కేటాయింపులున్నాయన్నారు. తక్కిన రోజుల్లో ఏరోజుకారోజు మూడు ప్రదేశాలలో టోకెన్ కేటాయిస్తామన్నారు. ఇప్పటికే ఆన్ లైన్ వైకుంఠ ద్వార దర్శన టికెట్లు కేటాయించామన్నారు. ప్రత్యేక దర్శనాలు రద్దు చేశామన్నారు. 12 వేల వాహనాలకు వాహన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని తెలిపారు. విఐపీలకు రాంభకిఛ వద్దే వాహనాలు అనుమతిస్తామన్నారు. భద్రత పై ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. టోకెన్ ఇచ్చే కేంద్రాల వద్ద విజిలెన్స్, పోలీసుల సహాయంతో ఏర్పాట్లు చేశామన్నారు. అన్న ప్రసాద కేంద్రం ఉదయం ఆరు గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆలయంలో అలంకరణ ప్రత్యేక నిపుణులతో చేయిస్తున్నామన్నారు. మూడువేల శ్రీవారి సేవకుల సేవలు వాడుకుంటామని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైకుంఠ ఏకాదశికి విఐపీల తాకిడి అధికంగా ఉన్న సందర్భంగా ప్రత్యేక భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా భద్రత కల్పిస్తామన్నారు. పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులకు టికెట్ పైనే రూట్ మ్యాప్ ఏర్పాటు చేశామన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా తిరుమలలో రూట్ మ్యాప్ తెలుసుకోవచ్చునని చెప్పారు. మూడు వేలమందితో వైకుంఠ ఏకాదశి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

# ఎన్‌సీఈఆర్టీకి అనుగుణంగా ఇంటర్‌లో సంస్కరణలు

**-నీట్,జెఈఈ పరీక్షలకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు**

**-మొదటి సంవత్సరం పరీక్ష ఎత్తివేత..ఇంటర్నల్ పరీక్షలకు ప్రాధాన్యం**

**తల్లిందండ్రులు, మేధావుల నుంచి సలహాల స్వీకరణ**

**-ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడి**

అమరావతి,జనవరి8

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.. ఇంటర్ విద్యలో ప్రభుత్వం కీలక సంస్కరణలు తీసుకు వస్తోంది..ఇంటర్ విద్యలో కీలక సంస్కరణలకు ఏపీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన పలు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. ప్రధానంగా మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలను తొలగించి రెండో సంవత్సరం పరీక్షలను నిర్వహిస్తామని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి కృతికా శుక్లా స్పష్టం చేశారు. మొదటి ఏడాది పరీక్షలు కాలేజీలో ఇంటర్నల్ గా నిర్వహిస్తామని.. రెండో సంవత్సరం మార్కులను పరిగణనలోకి తీసుకుంటాం అన్నారు.. చాలా రాష్ట్రాలు ఇంటర్ మొదటి ఏడాది పరీక్షలు నిర్వహించడం లేదన్నారు.. దీంతో పాటు ఇంటర్ లో సిలబస్ మార్చాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. ఎన్‌సిఇఆర్‌టి సిలబస్ ప్రవేశ పెట్టే ప్రతిపాదనకు సంబంధించిన ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటాం అని కృతికా శుక్లా..అన్నారు. ఈ మేరకు మీడియా సమావేశంలో ఆమె వెల్లడించారు. 2025-26 ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎన్‌సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలు ప్రవేశపెడతాం అని అన్నారు. దీంతో నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు సులభమవుతుం దన్నారు. 15 రాష్ట్రాల్లో ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను ఇంటర్‌లో ప్రవేశపెట్టారు. సిలబస్ సంస్కరణ, నూతన సబ్జెక్ట్ కాంబినేషన్లకు ప్రతిపాదనలు చేస్తున్నాం. పరీక్షల మార్కుల కేటాయింపు విధానంలో సంస్కరణలు తెస్తామని అన్నారు. ఇందులో భాగంగా ఇంటర్ మొదటి సంవత్సర పబ్లిక్ పరీక్షలు తొలగిస్తాం. ఆయా కళాశాలలు అంతర్గతంగా ప్రథమ సంవత్సర పరీక్షలు నిర్వహిస్తాయి. సీబీఎస్ఈ విధానంలో ముందుకెళ్తాం. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలనే బోర్డు నిర్వహిస్తుంది. ఈ నెల 26 లోగా సంస్కరణలపై సలహాలు, సూచనలు పంపాలి. ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ప్రతిపాదిత సంస్కరణల వివరాలు ఉంచాం' అని కృతికా శుక్లా తెలిపారు. ఇంటర్ విద్యలో సంస్కరణలపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. 'చాలా ఏళ్లుగా ఇంటర్ విద్యలో సంస్కరణలు జరగలేదు. జాతీయ కరికులం చట్టాన్ని అనుసరించి సంస్కరణలు చేపడుతున్నాం. సైన్స్, ఆర్ట్స్, భాషా సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తాం. 2024-25 నుంచి పదో తరగతిలో ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టారు. గత కొన్నేళ్లుగా ఇంటర్ బోర్డ్ లో సంస్కరణలు జరగలేదు.. ప్రస్తుతం నాలుగు సంస్కరణలు ప్రధానంగా ఉన్నాయి అన్నారు కృతికా శుక్లా.. గత కొన్నేళ్లుగా పాఠ్య పుస్తకాల్లో మార్పులు జరగలేదు.. ఇంటర్ విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరు అవుతారు.. వీరికి తగ్గట్టుగా కొత్త సిలబస్ తీసుకు రాబోతున్నాం అన్నారు. ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం సిలబస్ మార్పుపై దృష్టి పెట్టాం.. ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, ఇంగ్లీషు సిలబస్ మారుస్తున్నాం అన్నారు.. సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఈ సిలబస్‌పై దృష్టి పెట్టిందన్నారు. తెలుగు, సంస్కృతం, ఉర్దూ ఏదైనా అప్షన్ తీసుకునే అవకాశం విద్యార్థులకు ఉంది.. ఈ సిలబస్ వల్ల మాథ్స్.. కెమిస్ట్రీ లో ప్రస్తుతం ఉన్న సిలబస్ బాగా తగ్గుతుందన్నారు.. అః÷ూఇ సిలబస్ ప్రకారం ప్రస్తుతం మార్పులు జరుగుతున్నాయని వెల్లడించారు.. ఇంటర్ లో ఇక నుంచి ఇంటర్నల్ ప్రాక్టికల్ మార్క్స్ ఉంటాయి. ప్రతిసబ్జెక్టుకు ఈ ఇంటర్నల్ మార్కులు ఉంటాయి.. 20 మార్కులు ఇంటర్నల్ గా ఉంటాయని ఏపీ ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడించారు.

# అమెరికాలో మరోమారు కార్చిచ్చు

## లాస్ ఏంజిల్స్‌లో వేల ఎకరాలు దగ్ధం

## సురక్షిత ప్రాంతాలకు 30వేలమంది తరలింపు

న్యూయార్క్,జనవరి8 :
అమెరికాలో కుబేరులకు ఆవాసాలైన మూడు నగరాల్లో లాస్ ఏంజెలెస్ ఒకటి. ఇప్పుడు ఆ సిటీలోని అత్యంత ఖరీదైన ప్రదేశాన్ని కార్చిచ్చు చుట్టుముట్టింది. దీంతో వేలాది ఎకరాల్లోని విలాసవంతమైన ఇళ్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఇక్కడ సంపన్నవర్గాలు నివసించే ది పాలిసాడ్స్ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. దాదాపు 3000 ఎకరాలు దగ్ధమయ్యాయి. దీంతో 30,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాలామంది తమ సామగ్రి, వాహనాలను అక్కడే వదిలేసి ప్రాణాలు కాపాడుకోవడానికి తరలివెళ్లారు. వీధుల్లో పొగ కమ్మేసింది. మరోవైపు ఒక్కసారిగా ప్రజలు రోడ్ల పైకి రావడంతో చాలాచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇక్కడ కొండలపై ఉన్న రహదారులు ఇరుగ్గా ఉంటాయి. దీనికితోడు గాలులు ఎక్కువగా వీయడంతో మంటలు తొందరగా వ్యాపిస్తున్నాయి. రాత్రి వేళల్లో ఇక్కడ గంటకు 100 మైళ్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ స్పందిస్తూ.. 'చాలా నిర్మాణాలు కాలిపోయాయి. మరికొన్నిచోట్ల కూడా కార్చిచ్చులు పుట్టొచ్చని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు' అని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 13,000 నిర్మాణాలకు కార్చిచ్చు ముప్పున్నట్లు లాస్ ఏంజెలెస్ అగ్నిమాక అధికారి క్రిస్టీన్ క్రాప్లీ చెప్పారు. బెవర్లీ హిల్స్, హాలీవుడ్ హిల్స్, మలిబు, శాన్‌ఫెర్నాండో ప్రాంతాలకు కార్చిచ్చు వ్యాపించే ప్రమాదం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ్ి÷ర్ అలర్ట్ లెవల్స్‌ను పెంచారు. దాదాపు 62,000 మంది ప్రజలు కొన్ని గంటలుగా విద్యుత్తు లేక ఇబ్బందిపడుతున్నారు. ఇక్కడ మంటలను ఆర్పడానికి విమానాలు, హెలికాప్టర్లు, బుల్డోజర్లను అధికారులు రప్పించారు. హాలీవుడ్ స్టార్లు టామ్ హాంక్స్, రీస్ విథర్‌స్పూన్, స్పెన్సర్ ప్రాట్, హెడీ మోంటాగ్ వంటి నటుల ఇళ్లు అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది. మరికొందరి ఇళ్లు కూడా అగ్నికీలలకు సమీపంలో ఉన్నట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జోబైడెన్ ఇక్కడి కార్చిచ్చుపై స్పందించారు. తరచూ అప్‌డేట్లు తెలుసుకొంటున్నట్లు వెల్లడించారు. అక్కడి ప్రజలకు అవసరమైన అన్నిరకాల సాయాలను శ్వేతసౌధం చేస్తుందన్నారు. స్థానిక అధికారులతో తన బృందం టచ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటికే్ి÷ర్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ గ్రాంట్‌ను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. స్థానిక అధికారుల సూచనలు పాటించాలని కోరారు.

# 25 నుండి సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి:

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

## సిపిఐ( ఎం) పార్టీ అనుబంధ సంఘాలలో చేరండి

**చండూర్ జనవరి 8 (శాసనసభ న్యూస్):**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుండి 28 వరకు జరిగే సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపు నిచ్చారు. బుధవారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశానికి సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందే విధంగా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నేర్మట గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన పేదలకు పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేర్మట నుండి చుట్టుపక్కల ప్రాంతాలైన పుల్లెంల,శేరిగూడెం, గొల్లగూడెం, బంగారుగడ్డ, లెంకలపల్లి గ్రామాలకు లింకు రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఈ లింకు రోడ్లకు నిధులు మంజూరు చేసి ఈ రోడ్లు బాగు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇబ్రహీంపట్నం నుండి ఈ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అదేవిధంగా దేవరకొండ నుండి నాంపల్లి,తిమ్మారెడ్డి గూడెం, ధోనిపాముల, నేర్మట, కొండాపురం, చోల్లేడు, మునుగోడు, చిట్యాల, యాదగిరిగుట్టకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మించాలని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తుందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఢిల్లీలో రైతాంగం పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని ఉద్యమాలు నిర్వహిస్తుంటే మోడీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గత సంవత్సరం



రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాటాలు నిర్వహించిన సందర్భంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన అన్నారు.ఈ గ్రామంలోకొన్ని వార్డుల్లో రోడ్డు మరమ్మత్తులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అంతర్గత రోడ్లు సిసి రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. సిపిఎం పార్టీ అనుబంధ సంఘాలలో చేరాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈనెల 22న నేర్మట సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ ఉంటుందని, ఈ జెండా ఆవిష్కరణకు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ జెండా ఆవిష్కరణకు, మండల కమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, అంతిరెడ్డి, ఈరటి వెంకటయ్య, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, లక్ష్మమ్మ, కొత్తపల్లి లక్ష్మమ్మ, పర్వతాలు, జహంగీర్, నారపాక శంకర్, నారపాక నరసింహ, వెంకన్న, యాదయ్య, ఈరగట్ల నరసింహ, లింగమ్మ, హుస్సేన్, త దితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు



బీఆర్ఎస్ పార్టీ '2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు.
ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. ఢిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.





# నీళ్లకోసం తండ్లాట

## -ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించిన మహిళలు

నాగర్‌కర్నూల్, జనవరి 8
కాంగ్రెస్ పాలనలో తాగునీటి కోసం ప్రజలు తంటాలుడుతున్నారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి పార్టీ ఫిరాయింపులు, ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టడంలో ప్రభుత్వం బిజీగా దీంతో పాలనా పడకేయడంతో జనం ఇబ్బంది పడుతున్నారు. గుక్కెడు నీళ్ల కోసం మైళ్ల దూరం ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలోని ఏడో వార్డులో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నెల రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో చాలా దూరం నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీళ్ల సమస్య తీర్చాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం... -క్లీనర్ మృతి

కరీంనగర్, జనవరి 8 (ఆర్ఎన్ఎ): కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హుజురాబాద్ మండలం మాందాడిపల్లిలో వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారిపై అదుపుతప్పి లారీ చెట్టును ఢీ కొట్టింది. ప్రమాంలో లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి డ్రైవర్‌ను స్థానికులు, ఫైర్ సిబ్బంది బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆర్మీ కెప్టెన్‌గా చెప్పుకొని.. లక్షల్లో వసూలు

లక్నో,జనవరి 8 :
ఒడిశాకు చెందిన 40 ఏళ్ల వ్యక్తి.. ఆర్మీ కెప్టెన్ అని చెప్పుకుంటూ.. మహిళల్ని మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాలాసోర్ జిల్లాకు చెందిన హైదర్ అలీ అనే వ్యక్తి.. రిలేషన్‌షిప్ పేరుతో మహిళలతో పరిచయం పెంచుకునేవాడు. ఆ తర్వాత వాళ్ల నుంచి లక్షల్లో డబ్బులు వసూల్ చేసేవాడు. పోలీసుల వివరాల ప్రకారం.. తన పేరు హర్తిక్ బిగ్లో అని, ఆర్మీ మెడికల్ కార్ప్స్ ఆఫీసర్‌ను అంటూ అతను పరిచయం చేసుకునేవాడు. ఆడవాళ్లతో పరిచయం పెంచుకున్నాక, ఏవేవో కారణాలు చెబుతూ వారి నుంచి డబ్బులు లాగేవాడు. డబ్బులు ముట్టిన తర్వాత ఇక అతను తన కమ్యూనికేషన్ ముగించేవాడు. ఆ తర్వాత మరో లొకేషన్‌కు వెళ్లి కొత్త టార్గెట్లను వెతికేవాడు అని తెలుస్తోంది. మహిళల్ని బెదిరించి వసూల్ చేసిన డబ్బుతో చాలా విలాసవంతమైన జీవితాన్ని గడిపేవాడు. అయితే లక్నోలో ఓ మహిళ పరిచయం అయిన తర్వాత సీన్ మారింది. అతనిపై పోలీసు ఫిర్యాదు ఇవ్వడంతో .. ఆ వ్యక్తి నాటకాలు బయటపడ్డాయి. హైదరాబాద్, కేరళ, కర్నాటక, బెంగాల్ రాష్ట్రాల్లో హైదర్ అలీ సెక్యూర్టీ సంస్థల్లో పనిచేశాడు. ప్రతి సిటీలోనూ అతను మహిళల్ని వంచించినట్లు తెలుస్తోంది. ఆర్మీ దుస్తుల్లో ఉన్న ఫోటోలను అతను ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్స్‌లో పోస్టు చేసేవాడు. ఇండియన్ కమాండో హర్దిక్, ఆర్మన్‌బిగ్లో, ఆర్మీబెగ్లో, సోల్జర్స్3889 పేర్లతో అతను ప్రొఫైల్స్ క్రియేట్ చేశాడు. ఆర్మీ దుస్తులు, త్రీస్టార్ ఫ్లాప్స్, ఆర్మీ బీరెట్, ఫేక్ ఆధార్ కార్డు, ఆర్మీ క్యాంటీన్ కార్డు లాంటి వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతనికి ఏమైనా క్రిమినల్ రికార్డు ఉందా లేదా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. తనతో శారీరక సంబంధం పెట్టుకుని, డబ్బులు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తి పేర్కొన్నట్లు పోలీసు అధికారి నిపున్ అగర్వాల్ తెలిపారు. మతాన్ని చెప్పకుండానే అందరితో పరిచయం పెంచుకున్నట్లు తెలిసింది. అతని కాల్ రికార్డులను పరిశీలిస్తున్నారు. నలుగురు మహిళలతో లింకు ఉన్నట్లు నిందితుడు అలీ చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు.

# కేరళ ఉత్సవాల్లో అపశృతి

## -ఏనుగు బీభత్సం... 17 మందికి గాయాలు

తిరువనంతపురం, జనవరి 8
కేరళ రాష్ట్రంలో నిర్వహించిన ఉత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంది. ఉత్సవాల కోసం తీసుకొచ్చిన ఏనుగుల్లో ఒకటి జనాలపైకి దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున 12:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మలప్పురంలోని బీపీ అంగడి వద్ద మంగళవారం రాత్రి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఏనుగులను తీసుకొచ్చారు. ఉత్సవాలు జరుగుతుండగా.. ఉన్నట్టుండి ఓ ఏనుగు బీభత్సం సృష్టించింది. పెద్ద పెద్దగా శబ్దాలు చేస్తూ.. జనాల్లోకి దూసుకెళ్లింది. ఓ వ్యక్తిని తొండంతో ఎత్తి పక్కకు పడేసింది. ఈ ఘటనలో సదరు వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. ప్రస్తుతం అతడికి కొట్టకల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఏనుగు ఒక్కసారిగా బీభత్సం సృష్టించడంతో జాతరకు వచ్చిన ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఏనుగు దాడి నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో సుమారు 17 మందికిపైగా గాయపడినట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని ఏనుగును బంధించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

అమరావతి,జనవరి8 :
పుత్తడి ధర మరోమారు పెరిగింది..! వరుసగా మూడు రోజులు స్థిరంగా కొనసాగిన బంగారం ధరలు బుధవారం మళ్లీ పెరిగాయి. 2024లో గోల్డ్ రన్ హై స్పీడ్‌లో సాగింది. ఈ 2025లో కూడా అంతకుమించి బంగారం పరుగులు తీస్తుందని వ్యాపారవేత్తలు అంటున్నారు. దేశీయ మార్కెట్లో రూ.90 వేలకు చేరే ఛాన్స్ ఉందంటున్నారు..! ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి పై రూ.100 పెరగగా, 24 క్యారెట్లపై రూ.110 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో బుధవారం (జనవరి 8) 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.72,250గా.. 24 క్యారెట్ల ధర రూ.78,820గా ఉంది. మరోవైపు నిన్న భారీగా పెరిగిన వెండి ధర నేడు స్థిరంగా ఉంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.92,500గా నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విశాఖ, విజయవాడలో కిలో వెండి రూ.లక్షగా కొనసాగుతోంది.



## పలు అభివృద్ధి పనులకు,భవనాలకు

# శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 8** బుధవారం చేవెళ్ళ నియోజకవర్గం, చేవేళ్ళ మండలంలో ప్రాథమిక వ్యవసాయ, సహాకార పరపతి సంఘము (భవనమును), ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం లిమిటెడ్ గోడౌన్, ముడిమాల గేట్ నుండి మేడిపల్లి వరకు 24 కోట్ల బడ్జెట్ తో బిటి రోడ్ ప్రారంభం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేవర సమత వెంకట రెడ్డిలు రైతులపై వారికి ఉన్న ప్రేమను చాటుకోవడంతోపాటు, తన స్వంత డబ్బులతో వ్యవసాయ సహాకరా పరపతి సంఘం భవనమును 40 లక్షల రూపాయల వ్యయంతో కట్టించినందుకు ఎంతో సంతోషమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు ఎన్నో చేయాలని భార్యభర్తలకు (దంపతులకు) ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాన్ని, మండలాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి మీరు మరింత ముందుకు పోవాలని కోరుకుంటున్నాను అన్నారు. చేవేళ్ళ నియోజకవర్గానికి సంబంధించి రోడ్లు, కావాల్సిన బడ్జెట్ ను ప్రభుత్వం నుండి సహకారం అందించే విధంగా చూస్తానని తెలిపారు. మూడిమాల రోడ్డును అదే విధంగా హైదరాబాద్ నుండి చేవేళ్ళ రోడ్డును అభివృద్ధి చేయడానికి మరింత సహాకారం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో చేవేళ్ళ నియోజకవర్గం సంబంధించి ప్రత్యేక బడ్జెట్ ఉండేలా చూస్తాన్నారు. హైదరాబాద్ నుండి చేవేళ్ళ రోడ్డు ఇరువైపుల ఉన్న చెట్లను నష్ట పోకుండా వాటిని రోడ్డుకు ఇరువైపుల మరలా తీసి పెట్టడానికి ప్రత్యేక మిషనరీతో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చీప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ రంజీత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, డిసిసి ప్రెసిడెంట్ చల్లా నర్సింహారెడ్డి, జిల్లా లైబ్రరీ చైర్మన్ మధుసూధన్ రెడ్డి, ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, స్థానిక నాయకలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నర్సిరెడ్డిగూడెం భూనిర్వాసతులకు ఇళ్ల స్థలాల కేటాయింపు

**-అదనపు కలెక్టర్ చేతుల మీదుగా డ్రా తీసి ప్లాట్ల నిర్ధారణ.**





చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 9

శివన్నగూడెం రిజర్వాయర్ నందు ముంపుకు గురైన మర్రిగూడ మండలం నర్సిరెడ్డి గూడెం గ్రామ భూ నిర్వాసితులకు చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సుమంగళీ ఫంక్షన్ హాల్ లో బుధవారం ప్లాట్ల కేటాయింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా అదనపు కలెక్టర్ శ్రీనివాసులు హాజరై భూ నిర్వాసితులకు డ్రా పద్ధతిలో ప్లాట్ లను కేటాయించి మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న నర్సిరెడ్డిగూడెం గ్రామ 289 మంది భూ నిర్వాసితులకు చింతపల్లి మండల కేంద్రంలోని 154 సర్వే నెంబర్లో లే అవుట్ చేసి ప్లాట్ కేటాయించడం జరిగిందన్నారు. లేఅవుట్ ను డిస్ప్లేపై చేసి రైతులకు చూపించారు.ఈ లేఔట్ లో అన్ని వసతులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల నిమిత్తం సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పార్కు, విద్యుత్తు, వాటర్ ట్యాంకులు, అంగన్వాడి భవనం, దేవాలయాలు నిర్మిస్తామని టెండర్ ప్రాసెస్లో ఉన్నందున త్వరలోనే పూర్తి సౌకర్యాలు అందిస్తామని తెలిపారు. అనంతరం రైతుల సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. భూ నిర్వాసితులకు డ్రా పద్ధతిలో ప్లాట్లను కేటాయించి 289 లో 257 కేటాయించి,32 బ్యాలెన్స్ గా ఇవ్వవలసి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, ఇరిగేషన్ ఈ ఈ రాములు, డి ఈ ఖాసిం, ఏ ఈ రఘు, మర్రిగూడ ఎమ్మార్వో శ్రీనివాస్, చింతపల్లి ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, ఆర్ ఐ లు సునీత, రామారావు, మండల సర్వేయర్ రతన్లాల్, రెవిన్యూ సిబ్బంది,ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్పేస్ నిర్మాణానికి ప్రధాని గ్రీన్ సిగ్నల్

తిరువనంతపురం, జనవరి 8

ప్రముఖ రాకెట్ శాస్త్రవేత్త వీ నారాయణన్‌ను ఇస్రో చీఫ్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నదని, చంద్రయాన్-4తో పాటు గగన్‌యాన్ మిషన్లు తమ ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇస్రో చైర్మెన్‌తో పాటు అంతరిక్ష శాఖ కార్యదర్శిగా నియమితుడైన సందర్భంగా వీ నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచిందని, అలాంటి సంస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇస్రో చాలా గొప్ప సంస్థ అని, గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారని, ఈ సంస్థలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఓ ప్రశ్నకు బదులిస్తూ.. తన నియామకం గురించి తొలుత ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు వీ నారాయణన్ చెప్పారు. ప్రధానియే అన్నీ డిసైడ్ చేస్తున్నారని, పీఎంవో తనను కాంటాక్ట్ అయ్యిందని, ప్రస్తుతం ఇస్రో చైర్మెన్ ఎస్ సోమనాథ్ కూడా తనకు ఫోన్ కాల్ చేశారని, కొత్త అపాయింట్మెంట్ గురించి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. త్వరలో చేపట్టబోయే ఇస్రో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ.. ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నదని, ప్రస్తుతం ఇస్రో విజయవంతమైన దశలో వెళ్తోందన్నారు. చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ.. స్పేడెక్స్ మిషన్‌ను డిసెంబర్ 30వ తేదీన చేపట్టామని, జనవరి 9వ తేదీన స్పేడెక్స్ శాటిలైట్ల డాకింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గగన్‌యాన్ కూడా ఇస్రో ముందున్న అతిపెద్ద ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. క్రూ లేకుండా మాడ్యూల్‌ను ప్రయోగించే దాని కోసం ఇస్రోలో పనులు జరుగుతున్నాయన్నారు. జీఎస్ఎల్వీ ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ శాటిలైట్ను పంపేందుకు శ్రీహరికోటలో వర్క్ జరుగుతోందన్నారు. ఇస్రో మాక్ 3 వెహికిల్ ద్వారా అమెరికాకు చెందిన కమర్షియల్ శాటిలైట్‌ను కూడా ప్రయోగించనున్నారు. గగన్‌యాన్ రాకెట్ అసెంబ్లింగ్‌కు చెందిన పనులు కూడా శ్రీహరికోట్లో ప్రోగ్రెస్ అవుతున్నాయి. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. చంద్రయాన్ 4 ద్వారా ఆ ప్రదేశంలో చంద్రుడిపై ల్యాండ్ అయి, శ్యాంపిళ్లు సేకరించిన తర్వాత మళ్లీ తిరిగి వచ్చే రీతిలో పనులు జరుగుతున్నాయన్నారు. భారత స్పేస్ స్టేషన్‌ని సెటప్ చేసేందుకు ప్లాన్ జరుగుతోందన్నారు. స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని మోదీ అనుమతి కూడా తమకు దక్కిందన్నారు. స్పేస్ స్టేషన్‌కు అయిదు మాడ్యూళ్లు ఉంటాయని, 2028లో స్పేస్ స్టేషన్‌కు తొలి మాడ్యూల్‌ను లాంచ్ చేసే రీతిలో అనుమతి దక్కిందన్నారు.



# సావిత్రిబాయి పూలే జయంతి ఐదవ వార్షికోత్సవ ఉత్సవాలు


చండూర్ జనవరి 8 (శాసనసభ న్యూస్):

అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రథమ భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పులే 194 వ జయంతి సందర్భంగా అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఐదవ వార్షికోత్సవ జాతీయస్థాయి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ రచయిత ఐదారి కలం నాగిళ్ళ శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 వ నాడు రవీంద్ర భారతి లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకుఅవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ అవార్డ్స్ కు సంఘ సంస్కర్తలు, సినిమా నటులు, ఉపాధ్యాయులు, రైతులు, విద్యావేత్తలు,ఉద్యమకారులు, కళాకారులు, సాహితీవేత్తలు,న్యాయవాదులు,కులవృత్తులు, టీవీ కళాకారులు, పండితులు, పురోహితులు, జ్యోతిష్కులు,మిమిక్రీ కళాకారులు, పర్యావరణవేత్తలు, దర్శకులు, ప్రొడ్యూసర్లు, ప్రొఫెసర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, గాయకులు, నాట్య, స్టేజి కళాకారులు, స్టంట్, కరాటే మాస్టర్లు జనవరి 15 వరకు ఫోన్ నెంబర్ కు 6302908528 9985584040 లకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు

# గుర్తుతెలియని అస్తిపంజరం ఆచూకీ లభ్యం

**-ఎంపీ పటేల్ గుడా వాసిగా గుర్తింపు**

**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 8**



బొంగులూరులోని ఈకామ్ ఎక్స్‌ప్రెస్ వెనుకవైపు, మంగళ్‌పల్లి అటవీప్రాంతంలో ఒక గుర్తు తెలియని అస్థిపంజరం దొరికిందని ఆదిబట్ల ఇన్స్పెక్టర్ కు సమాచారం అందింది. వెంటనే ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి బృందంతో కలిసి ఆ ప్రదేశానికి చేరుకోగా ఒక తెలియని అస్థిపంజరం కనిపించింది. విచారణలో గుర్తు తెలియని అస్థిపంజరం మగ మనిషిదని తేలింది. ఘటనా స్థలంలో దొరికిన వస్తువులను ఆదిబట్ల పీఎస్‌లో నమోదైన మిస్సింగ్ కేసుతో పోల్చి చూడగా సంఖ్య 561/2024 %ఖ/ష్ట్ర% అది సరిపోలింది. వెంటనే ఆ మిస్సింగ్ కేసులో ఫిర్యాదుదారుని ఇంటి, %=/శీ ఎ.చీశీ% 4-47, ఎంపీ పటేల్‌గూడ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా. అస్తిపంజరం తాలూకు వారికి సమాచారం ఇవ్వగా వారు సంఘటనా స్థలానికి వచ్చి వస్తువులను ధృవీకరించారు. షర్ట్ - ఆనంద్ టైలర్స్ పటేల్‌గూడ , దంతాలు,ధోతీ,మణికట్టు దారం తిరుపతి ఆలయానికి చెందినది (మరణించిన వ్యక్తి). తప్పిపోయినప్పుడు అవే బట్టలు ధరించాడని, మరణించిన అతని తండ్రి పేరు యమజాల లక్ష్మయ్య తండ్రి (లేట్)చంద్రయ్య, వయస్సు 78 గృహస్థుడని గుర్తించి ధృవీకరించారు. అతని మరణానికి కారణాలు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపారు

# చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 8**




చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం నాడు డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కేస రవి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. సిబ్బంది విధులకు సరిగా హాజరవుతున్న రాలేదా అని హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. అనంతరం చికిత్స పొందుతున్న ఒక పేషెంట్ కు వైద్యం చేశారు. ఓపి రిజిస్టర్ చూసి ఫార్మసీలో డ్రగ్స్ యొక్క స్టాక్ ను పరిశీలించారు. కాలం చెల్లిన మందులు ఏమైనా ఉంటే వెంటనే తీసివేయాలని సూచించారు. రిజిస్టర్లో ఎప్పటికప్పుడు వైద్యానికి సంబంధించిన విషయాన్ని పొందుపరచాలన్నారు. ఇటీవల కొత్తగా ఒకస్టాఫ్ నర్స్ విధుల్లో చేరారని ఇబ్బంది కలగకుండా మరొక స్టాఫ్ నర్స్ నర్సును పురమాయిస్తామని తెలిపారు. బీపీ, షుగర్ తదితర వ్యాధుల సమాచారాన్ని ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. ఆయుష్మాన్ భారత్ ఆన్లైన్ పర్సంటేజ్ పెంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సయ్యద్ ఇక్బాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.**

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 8**



ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు %ష్ట్రజూం:7/స్త్రఎవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# అయ్యప్ప స్వామి మహ పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి

**చండూర్ జనవరి 8 (శాసనసభ న్యూస్):**



నాంపల్లి మండల కేంద్రంలో గజ్జల అనంతలక్ష్మి కృష్ణారెడ్డి దంపతులు నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చాంద్ పాషా కు ఘన సన్మానం

**చండూర్ జనవరి 8 (శాసనసభ న్యూస్):**

నూతనంగా నియమితులైన చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శిగా చాంద్ పాషా ను గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదళ్ అధ్యక్షులు మొహమ్మద్ అబ్బాస్, మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖదీర్, మహమ్మద్ ఆరిఫ్, మొహమ్మద్ నహీం, మొహమ్మద్ ఇసుఫ్, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 8

సంగారెడ్డి లో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరగబోయే రాష్ట్ర మహాసభలో జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటం నిర్దేశించుకోవడం కోసం ఈ మహాసభలు జరుగుతున్నాయి అన్నారు. ప్రభుత్వాలు మారినా విధానాలు మారడం లేదు రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలు కావడం లేదు కార్మిక సమస్యలు పరిష్కరించకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలన్నారు కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. పెండింగులో ఆరోగ్య శ్రీ నిధులు 1000 కోట్లు విడుదల చేయాలి. ఆరోగ్యశ్రీ నిధుల పెండింగ్ వల్ల హాస్పిటల్ సేవాలు ఈనెల 10 నుండి బంద్ చేస్తామనడం సరైంది కాదు తద్వారా పేదలకు వైద్యం అందని పరిస్థితి ఉంటుంది కనుక ఆరోగ్యశ్రీ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి. తుక్కగూడ లో ప్రధానోపాధ్యాయుడిని కాళ్ళు మొక్కించిన వారిని వెంటనే అరెస్టు చేయాలి. సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంది అన్నారు. కేంద్రం పూర్తిగా ప్రజా సంపదను ప్రయివేట్ శక్తులకు కట్టబెడుతుంది అన్నారు. కులం మతం ప్రాంతలను ఉపయోగించుకొని మత రాజకీయం చేస్తుంది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాకముందు అనేక హామీలు ఇచ్చింది అన్నారు. అధికారం లోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా హామీలు అమలు చేయలేదు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఫెన్షన్స్, రేషన్ కార్డులు, ధరణి సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. పాఠశాల్లో హెచ్ఎంతో విద్యార్థి కాళ్ళు మొక్కించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సిరియస్ గా ప్రభుత్వం స్పందించాలి అన్నారు. సంగారెడ్డి పట్టణం లో ఈ నెల 25 నుంచి28 వరకు జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలన్నారు. ఈ మహాసభలో కార్మికులు, కర్షకులు, యువకులు, విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొంది%శీ%చి అనేక తీర్మానాలు చేస్తుందన్నారు. ఈ మహాసభలకు సీపీఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, రాఘవులు, విజయన్ రాఘవన్ గార్లు హాజరు అవుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడ సామెల్, రామచందర్, చంద్రమోహన్ , కవిత, జగదీష్, జగన్, నరసింహ్మ






పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య, శ్యామ్ సుందర్, సుమలత,నరసింహ్మా, అంజయ్య, బుగ్గరాములు, రుద్రకుమార్, జగన్ ఇబ్రహీంపట్నం టౌన్ కార్యదర్శి ఎల్లేష్, జిల్లా క్యాడర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తండ్రి జ్ఞాపకార్థం పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ.

- పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి:ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి-







తుర్కయంజాల్,జనవరి 08(శాసన సభ ): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూర్ లో మల్‌రెడ్డి బాల్‌రెడ్డి స్మృతిఘాట్‌ను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి,రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి బాల్ రెడ్డి జ్ఞాపకార్థం పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్మికులు అంకితభావంతో పనిచేయడం వల్లే గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. కార్మికుల శ్రమ వల్లే ప్రజలు ఆరోగ్యంగా ఉండగలుగుతున్నారని, వారికి మద్దతు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రమున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, మాజీ ఎంపీపీ మల్‌రెడ్డి యాదిరెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు అభిషేక్ రెడ్డి,టి. పి. సి. సి సభ్యులు,కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు



# కాంగ్రెస్ పార్టీ పై బీజేపీ కార్యకర్తల నిరసన

చండూర్ జనవరి 8 (శాసనసభ న్యూస్):

బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడి చేసిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం రోజు మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాఏయకులు భవనం మధు సూధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, బిజెపి బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, నియెజక వర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లు మొగుదాల లింగ స్వామి, అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, కొత్త శంకర్, ఏర్పుల క్రాంతి కుమార్, దళితమోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, దళిత మోర్చా జిల్లా నాయకులు పందుల నర్సింహ, నీరుడు రాజారాం, సీనియర్ నాయకులు కంభంపాటి నర్సింహ, దాం విష్ణు, మండల కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్, బిజెవైయం మండల ప్రధాన కార్యదర్శి స్వామి, ఓ బిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి, నేలకంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార దృష్టితో చూడొద్దు

హైదరాబాద్,జనవరి8 ప్రైవేటు విద్యా సంస్థలు వ్యాపార దృష్టితో కాకుండా, భావి భారత పౌరులను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. తెలంగాణ రికాగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రైవేటు విద్యా సంస్థల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు సమాంతరంగా పనిచేసినపుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం విద్యార్థులు ప్రైవేటు సంస్థలల్లోనే చదువుతున్నారని, వ్యాపర దృష్టితో కాకుండా విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించేందుకు అందించేందుకు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మధుసూధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ చెరువును పరిశీలించిన

# హైడ్రా కమిషనర్?

## -శాస్త్రీయ పద్ధతుల్లో చెరువు ఎఫ్ టీఎల్ ను నిర్ధారిస్తాం.

## -నిర్వాసితులు ఆందోళన చెందాల్సిన పని లేదని భరోసా:హైడ్రా కమిషనర్? ఏవీ రంగనాథ్

తుర్కయంజాల్, జనవరి 08(శాసన సభ ):

తుర్కయంజాల్ మున్సిపల్ మాసబ్ చెరువు ను హైడ్రా కమిషనర్? ఏవీ రంగనాథ్? శనివారం సందర్శించారు. హైడ్రా కమిషనర్?తో పాటు మున్సిపల్ , రెవెన్యు, ఇరిగేషన్? అధికారులు పాల్గొన్నారు. మాసబ్ చెరువు లో మట్టి నింపిన ప్రాంతంలో,ఎఫ్?టీఎల్?, బఫర్? జోన్?లో ఆక్రమణలు,ఆదిత్య నగర్ లో నీట మునిగిన ఇండ్లను,చెరువు శిఖం లో వేసిన రోడ్డు హద్దులను, ఇంజాపూర్ లోని దిలా వర్ ఖాన్ చెరువు సంబంధించిన వివరాలను కమిషనర్? రంగనాథ్? అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ ఫిర్యాదులపై క్షేత్ర స్థాయి పరిశీలన చేశామని, ఇరిగేషన్ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో చర్చిస్తామని, అలాగే ఐఐటి, బిట్స్ పిలాని, జెఎన్టీయూ విద్యాలయాల ఇంజనీరింగ్ నిపుణులతో కూడా అధ్యయనం చేయిస్తామన్నారు. ఎన్నార్ఎస్సీ ఇమేజీలు, గ్రామాలకు చెందిన మ్యాప్స్ తో పరిశీలించి రెండు మూడు నెలల్లో శాస్త్రీయ పద్ధతుల్లో చెరువు ఎఫ్ టీఎల్ నిర్ధారిస్తామని, ఆక్రమణలపై నిష్పక్షపాతంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తుర్కయాంజల్ చెరువులోకి మురుగు నీరు వచ్చి చేరుతోందని, ఆ నీరు కిందకు పోవడం లేదని స్థానికుల ఫిర్యాదు చేశారని తెలిపారు. తాము ఇంటి స్థలాలు కొన్నప్పుడు ఈ స్థలంలో నీరు నిలవ లేదని చెరువుపై భాగంలో ఆదిత్య నగర్ నివాసితుల ఫిర్యాదు చేశారన్నారు. చెరువుకు సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకొని శాస్త్రీయ పద్దతిలో ఎఫ్ టీఎల్ నిర్ణయిస్తామని రంగనాథ్ హామీ ఇచ్చారు. నిర్వాసితులు ఆందోళన చెందాల్సిన పని లేదని భరోసా ఇచ్చారు. హైడ్రా పేరు చెప్పి మిమ్ములను భయపెట్టేందుకు ప్రయత్నిస్తే నమ్మవద్దన్నారు. తుర్కయాంజల్ చెరువు విస్తరణ 495 ఎకరాల్లో ఉందని..మొత్తం విస్తీర్ణం 522 ఏకరాలని.. అన్ని లెక్కలను పరిగణనలోకి తీసుకుని విచారణ చేస్తామన్నారు. తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి,ఇరిగేషన్ డీఈ చెన్నకేశవరెడ్డి,మున్సిపల్ డీఈ భిక్షపతి, ఏఈ వంశీ, ఏఈ చంద్రశేఖర్, ఆర్ఐ నిజాముద్దీన్ టీపీబీవో దినేష్, స్థానిక నాయకులు విజయానంద్‌రెడ్డి, బొక్క వంశీధర్‌రెడ్డి, కొత్తకుర్మ కుమార్,డా.రాగ్యానాయక్, బొడ్డు శ్రీను, గౌని వినోద్‌కుమార్, సీపీఐ నాయకుడు శివకుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# పోర్టుకు భూములిచ్చి డబ్బులు పడనివారు సచివాలయంలో సంప్రదించాలి: తహసీల్దార్ స్వర్ణ



గుడ్లూరు, : రామాయపట్నం పోర్టుకు భూములు ఇచ్చి డబ్బులు పడని వారు చేవూరు గ్రామ సచివాలయంలో సంప్రదించాలని తహసీల్దార్ స్వర్ణ తెలిపారు. ఆ పొలాలకు సంబంధించి తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లను చూపించాలని ఆమె కోరారు. కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ ఆదేశాల మేరకు సచివాలయంలో రెండు రోజులుగా క్యాంప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. డబ్బులు పడనివారు తమ వద్దనున్న అగ్రిమెంట్ పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని చేవూరు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అమె కోరారు. ఇప్పటికే గ్రామంలో దండోరా వేయించామని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే వారి ఖాతాలో నగదు జమవుతుందని ఆమె తెలిపారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

## -తేరుబజార్లో సిసి రోడ్డుకు భూమి పూజ....

## -టిడిపి జిల్లాఉపాధ్యక్షుడు సాంబశివరెడ్డి....

పత్తికొండ

పత్తికొండ:పత్తికొండ పట్టణంలోని తేరు బజార్ లోని పెద్ద మసీదు నుండి పెద్దమ్మ గుడి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి. మూడు దశాబ్దాల నుండి తేరు బజారులోని పెద్ద మసీదు నుండి పెద్దమ్మ గుడి వరకు సిసి రహదారి లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు. ఈ ప్రాంతంలోనే వీరబ్రహ్మేంద్రస్వామి తిరుణాల సందర్భంగా జాతరకు పలు రకాల దుకాణాలు ఏర్పాటు చేసుకుంటారు అలాంటి ప్రాంతంలో రహదారి లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు. ఈ ప్రాంతంలో సిసి రహదారిని సైడు కాలువలను నిర్మించాలని ఆ ప్రాంత ప్రజలు పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ప్రజల కోరిక మేరకు సీసీ రహదారి నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ మేరకు ఈరోజు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివరెడ్డి , సర్పంచ్ కొమ్ము దీపిక,సురేష్ కుమార్ సిసి రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకపోవడంతో గ్రామాలు అభివృద్ధిలో వెనుకబడిపోయాయని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులను కేటాయించినట్లు తెలిపారు. పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామాల్లో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో,నాయకులు,అధికారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోసిగి మారికాంబ దేవర మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ నాగరాజు

జనవరి 08:-

కోసిగిలో బుధవారం రోజు జరిగిన మారికాంబా దేవి జాతరలో భాగంగా ముఖ్య అతిథిగా కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు, మంత్రాలయం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి మరియు యువ నాయకులు సురేష్ నాయుడు, రామకృష్ణ రెడ్డి, సతీష్ నాయుడు పాల్గొని దేవి వారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి జిల్లా ఉపాధ్యక్షులు ముత్తు రెడ్డి ఘన స్వాగతం పలికారు. ముత్తు రెడ్డి ఏర్పాటు చేసిన విందులో పాల్గొని స్వీకరించారు. వారు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలు యావత్ భారతదేశ ప్రజలు సుఖశాంతులతో ఆయుష్షు ఆరోగ్యాలతో జీవించాలని, రాష్ట్రములో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమము అభివృద్ధి ఫలాలు అర్హులైన అందరికీ అందాలని కోరారు. ఈ కార్యక్రమములో పల్లెపాడు రామిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న, రాకేష్ రెడ్డి, కురువ వీరేష్, రామలింగ అన్న, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట నీటి ప్రణాళిక పైన రైతులకుఅవగాహణ కార్యక్రమం.

తలుపుల :

శ్రీ సత్య సాయి జిల్లా తలుపుల మండలం గొల్లపల్లితాండ గ్రామం నందు గ్రామంలో సిఎస్ఎ సంస్థ ఆధ్వర్యంలో %చీఖీ% కోఆర్డినేటర్ శ్యామల గారు పంట నీరు ప్రణాళిక. గ్రామస్థాయి భూగర్భ జల వనరుల బడ్జెట్ అనే కార్యక్రమం గ్రామ రైతులు సమక్షంలో గొల్లపల్లితాండలో రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలుపుల మండలం ఎంపీడీవో రాము నాయక్ సర్ గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి భాగ గుళ్ళబడుతుంది, మంచి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తింటాము అన్నారు అంతే కాకుండ నీటి సంరక్షణ కోసం అందరం పని చేయాలని చెప్పడం జరిగింది.ఉపాధి హామీ సిబ్బంది మోహన్ గారు అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం గురించి గ్రామ రైతులకు పూర్తిగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మిత్రా హెల్ప్ లైన్ భాస్కర్ , విద్యాసాగర్ గారు ఆ గ్రామ రైతులు మరియు సిఆర్పి శారద సుజిత కె వి రమణ గారు మిగతా సీఆర్పీలు గ్రామ రైతులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# కూటమి ప్రభుత్వం ఎన్నికలు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి-సీపీఐ

వెల్దుర్తి మండలంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే జగన్నాథం వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలం ఇవ్వాలని, గృహ నిర్మాణాలకు 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో వెల్దుర్తి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గిరి రైతు సంఘం అధ్యక్షులు డి రాజు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మాధవస్వామి సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు. చిన్న వ్యాపార సంఘం అధ్యక్షుడు అనీలు. మినీ ఆటో నాయకులు రాఘవేంద్ర .రాముడు. తదితరులు పాల్గొన్నారు






# క్యాలండర్ ఆవిడకరణ

కావలి,

ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్లు ఉద్యోగుల సంఘం - నెల్లూరు జిల్లా శాఖ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను నెల్లూరు నగరంలోని జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీ నాగశేఖర్ చేతులు మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ తో పాటు రీ సర్వే లో కావాల్సిన లాప్టాప్, స్టేషనరీ, టి,ఏ బిల్,రోవర్లు వంటి సమస్యల గురించి మెమొరాండం ఇవ్వడం జరిగంది.ఈ కార్యక్రమంలో సంఘం తరుపున రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.హచ్.అంకయ్య, జిల్లా అధ్యక్షుడు బి. లక్ష్మ నంద,ఆటలు మరియు సాంస్కృతిక సెక్రటరీ షేక్ మన్సూర్ ,%జుజ% మెంబర్ ఎస్.గోపాల్ కృష్ణ, %ఱూూ% ఆఫీసు సభ్యులు మరియు గ్రామ సర్వేయర్లు పొల్గనడం జరిగింది.

# పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు వితరణ చేసిన అర్వపల్లి సులేఖ్య




కావలి,

బుధవారం రోజున కావలి పట్టణం నివాసులు ఎరియా హాస్పిటల్ పక్కనే ఉన్న అతిథి హెూటల్ అధినేతఅర్యవైశ్య ప్రముఖులు, అర్వపల్లి నాగరాజ - సృజన దంపతుల కుమార్తె కుమారి అర్వపల్లి సులేఖ్య పుట్టినరోజు సందర్భంగా తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో నిరుపేదలకు దుప్పట్లు వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాత అర్వపల్లి నాగరాజ, వారి కుమార్తె అర్వపల్లి సులేఖ్య, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ఆహ్వానించిన కలుగోల శాంభవి అమ్మవారి తిరునాళ్ళ ముఠా యూనియన్





కావలి,

శ్రీశ్రీశ్రీ కలగోలమ్మ శాంభవి తల్లి అమ్మవారి తిరునాళ్ల, ముఠా యూనియన్, ప్రసాదు, గురవయ్య గురవయ్య, మిత్రులు ఎమ్మెల్యేని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ ముఠా యూనియన్ సభ్యులు, ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త మోడరన్ నరసింహారావు ,సోమిశెట్టి ఉమా పాల్గొన్నారు.

## శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోరికాన రవికుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

కొత్తూరు 08సర్పంచ్ పడాల.లక్ష్మణరావు గోగుల ప్రసాదరావు నాయుడు . వడమ శ్రీను ,చక్రపాణి వీరితో పాటుగా జనసేన పార్టీ కొత్తూరు మండల అధ్యక్షులు దుంపక జయరాజు,ఉపాధ్యక్షులు అదపాక అశోక్, ఇసాయి వెంకటేష్, తలచంద్రి శివ కృష్ణ, మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కలవడం జరిగింది..

# ప్రాణాలు కాపాడే పోలీసులకే రక్షణ లేదు

హైదరాబాద్,జనవరి 8 : హెూంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మీ పాలనలో ప్రజల ప్రాణాలు కాపాడిన పోలీసుల జీవితాలకే 'భద్రత' లేకుండా పోవడం సిగ్గు చేటు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రిటైర్డ్ పోలీసు ఉద్యోగి సాధిక్ అలీ 8 నెలల నుంచి తనకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్నానని, ఇక అతహత్యే శరణ్యం అంటూ ఆవేదన చెందుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన అన్ని వర్గాలతో పాటు రిటైర్మెంట్ ఉద్యోగులకు కూడా శాపంగా మారిందని హరీశ్‌రావు విమర్శించారు. విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపే రోజుల్లో వారిని మానసిక క్షోభకు గురి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. దాదాపు 7,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు వారికి హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఏడాది కాలంగా ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకుంటే గాని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని దుస్థితికి విశ్రాంత ఉద్యోగులను నెట్టడం శోచనీయమని విమర్శించారు.

# కేటీఆర్ లంచ్‌మోషన్ పిటిషన్‌కు కోర్టు అనుమతి

హైదరాబాద్, జనవరి 8 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతినిచ్చింది. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో ఈ నెల 9వ తేదీన విచారణకు రావాలని ఏసీబీ నిన్న నోటీసులు పంపించింది. అయితే ఈ విచారణకు లాయర్లతో హాజరయ్యేందుకు అనుమతించాలని కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌కు హైకోర్టు అంగీకరించింది. మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ పిటిషన్‌పై విచారణ జరుపుతామని తెలిపింది. కాగా, ఫార్ములా ఈ-కార్ రేస్‌పై అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెట్టాలని కోరితే ముఖ్యమంత్రి ఎందుకు పారిపోయారని, రేవంత్‌రెడ్డికి దమ్ముంటే.. ఆయ న జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో మీడియా సమక్షంలో చర్చ పెడితే తాను రెడీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. ఆ తర్వాత ఏసీబీ విచారణకైనా, ఈడీ విచారణకైనా సిద్ధమేని స్పష్టంచేశారు. రాజ్యాంగం, న్యాయస్థానాలు, న్యాయమూర్తులపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉన్నదని, తనపై మోపిన అక్రమ కేసులపై న్యాయస్థానాల్లోనే కొట్లాడుతామని తేల్చిచెప్పారు. ఈ కేసులు ఆరంభం మాత్రమేనని, నాలుగేండ్లలో ఇంకా ఎన్ని కేసులు పెట్టినా ఎదురొంటామని, దేశానికి రక్షణ కవచంలా న్యాయ వ్యవస్థ ఉన్నదని పేర్కొన్నారు. 'నిజాయితీకి ధైర్యం ఎకువ.. రోషంగల్ల తెలంగాణ బిడ్డగా ఏ విచారణనైనా ఎదురొనేందుకు సిద్ధం' అని చెప్పారు. లాయర్లతో విచారణకు బుధవారం హైకోర్టు అనుమతిస్తే 9న ఏసీబీ విచారణకు లాయర్లతో వెళ్తానని తెలిపారు. 16న ఈడీ విచారణకు కూడా హాజరవుతానని, వారు ఏమడిగినా సమాధానం చెప్తానని, దాపరికం లేదు.. దాయాల్సిందేమీ లేదని వెల్లడించారు.

# అల్లూరులో కన్నుల పండువగా శ్రీ పోలేరమ్మ తల్లి జాతర

కావలి,

అల్లూరులో శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మంగళవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. కావలి శాసనసభ్యులు వెంట రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి, కోవూరు ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు రూరల్ టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అతిథులకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ అల్లూరులో ఎంతో మహిమ గల తల్లి, శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం, మహద్భాగ్యం అన్నారు. రాష్ట్ర ప్రజలందరిపై, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ పోలేరమ్మ తల్లి ఆశీస్సులు పుష్కలంగా ఉండాలని అమ్మను వేడుకున్నానన్నారు. ఎటువంటి అరిష్టాలు లేకుండా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని అత్యంత మహిమగల శ్రీ పోలేరమ్మ తల్లిని మనసారా ప్రార్థించానని తెలిపారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, కావలి నియోజకవర్గంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది రాకుండా కాపు కాస్తానని తెలిపారు. అల్లూరు అల్లుడిగా అల్లూరు ప్రజలు చూపుతున్న అభిమానం ఎనలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ క్యామీడి యాక్టర్స్ తో సరదా గా గడిపారు.

# రాష్ట్రస్థాయి ఏపీ పాలిటెక్ ఫెస్ట్ 2024-25లో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

కందుకూరు,

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ ఈసీఈ డిప్లొమా విద్యార్థులు "నేచురల్ అండ్ మల్టీపర్పస్ సస్టైనబుల్ కోల్డ్ స్టోరేజ్" అనే ప్రాజెక్టుతో రాష్ట్రస్థాయి ఏపీ పాలిటెక్ ఫెస్ట్ 2024-25లో తమ ప్రతిభను ప్రదర్శించారు. డా. ఎం. లక్ష్మణ్ రావు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. సంపత్ కుమార్ మార్గదర్శకత్వంలో రూపొందించిన ఈ ప్రాజెక్ట్ విశేష ప్రశంసలను అందుకుంది. కాలేజ్ కరస్పాండెంట్ రామయ్య విద్యార్థులు మరియు మార్గదర్శకుల కృషిని ప్రశంసిస్తూ, ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రివర్యులు నారా లోకేష్ ప్రశంసలు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డా. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థుల్లో సృజనాత్మకత మరియు ఆవిష్కరణను పెంపొందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉండి, విద్యా రంగంలో ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పుతుంది అని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో రెండో స్థానం సాధించి, రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ చూపిన విద్యార్థుల ఈ విజయాన్ని కళాశాల గర్వంగా భావిస్తున్నట్లుగా ప్రిన్సిపల్ వి.హరిబాబు పేర్కొన్నారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్‌లో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా ప్రిన్సిపాల్ వి. హరిబాబు, ఆర్అండ్‌డి డీన్ డా. ఎం. లక్ష్మణ్ రావు, మెకానికల్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# అల్లూరులో కన్నుల పండువగా శ్రీ పోలేరమ్మ తల్లి జాతర

కావలి,
అల్లూరులో శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మంగళవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. కావలి శాసనసభ్యులు వెంట రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి, కోవూరు ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు రూరల్ టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అతిథులకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ అల్లూరులో ఎంతో మహిమ గల తల్లి, శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం, మహద్భాగ్యం అన్నారు. రాష్ట్ర ప్రజలందరిపై, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ పోలేరమ్మ తల్లి ఆశీస్సులు పుష్కలంగా ఉండాలని అమ్మను వేడుకున్నానన్నారు. ఎటువంటి అరిష్టాలు లేకుండా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు,సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని అత్యంత మహిమగల శ్రీ పోలేరమ్మ తల్లిని మనసారా ప్రార్థించానని తెలిపారు.కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, కావలి నియోజకవర్గంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది రాకుండా కాపు కాస్తానని



తెలిపారు. అల్లూరు అల్లుడిగా అల్లూరు ప్రజలు చూపుతున్న అభిమానం ఎనలేనిదని తెలిపారు

# అథ్లెటిక్స్‌లో టి ఆర్ ఆర్ విద్యార్థుల ప్రతిభ

కందుకూరు,
నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడలలో టీ.ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అథెలిటిక్స్ లో విజయం సాధించారు. 2024-25 సం. కు నెల్లూరు పట్టణంలో నిర్వహించిన యూత్ గేమ్స్ లో భాగంగా కళాశాల



విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిభ సాధించారు. సెకండ్ బిఎస్సి అశ్వని షాట్ పుట్ లో ప్రథమ స్థానమునూ మరియు హరిత తృతీయ స్థానం సాధించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర స్థాయి క్రీడలలో మంచి ప్రతిభ కనబరచాలని ఆశీస్సులు తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరక్టర్ కరుణ కుమార్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## కానుక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిపిఐ దళిత బహుజన సంఘాల నాయకులు పి మాల కొండయ్య పాలేటి కోటేశ్వరరావు బి వెంకటేశ్వర్లు బి సురేష్ బాబు

### నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగని అక్షర విన్యాసం చేస్తున్న కానుక దినపత్రిక భవిష్యత్తులో సైతం ప్రజల పక్షాన నిలబడాలని ఆకాంక్షించిన నాయకులు

కందుకూరు,
స్థానిక సిపిఐ కార్యాలయంలో కానుక దినపత్రిక నూతన సంవత్సరంగా ప్రశ్నించిన క్యాలెండర్ను కానుక దినపత్రిక ప్రకాశం నెల్లూరు జిల్లాల బీరో ఇన్చార్జి ఉప్పుటూరు మాధవరావు కందుకూరు ఇన్చార్జి బొమ్మల ధర్మయ్య ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు దళిత ప్రజాసంఘాల నేతలు పాలేటి కోటేశ్వరరావు బి వెంకటేశ్వర్లు విచ్చేసి క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కానుక దినపత్రిక నిరంతరం ప్రజల పక్షాన పేద కార్మిక కర్షక వర్గాల సమస్యల పరిష్కారం





కోసం పదునైన కలంతో కథనాలు ప్రశ్నిస్తూ పేద వర్గాలకు న్యాయం జరిగేలా ముందుకు సాగుతుందని అన్నారు ఇదేవిధంగా భవిష్యత్తులో సైతం కానుక దినపత్రిక ప్రజల పక్షాన నిలబడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు కంచర్ల మల్లికార్జున బి మాల్యాద్రి కే మాల్యాద్రి ప్రసాద్ మనోహర్ బోయల్లమురళి అధ్యాపకులు ఆసిఫ్ ఉద్దీన్ కానుక కందుకూరు పట్టణ రూరల్ అర్బన్ విలేకరులు బీరకాయల శీను రవీందర్ రెడ్డి లక్ష్మణ్ వలేటివారిపాలెం విలేఖరి దండ బోయిన బాబురావు ఉలవపాడు విలేఖరి ఏసుబాబు లింగసముద్రం విలేకరులు మార్తాటి నరసింహం సాయి గణేష్ గుడ్లూరు విలేకరి రాము తదితరులు పాల్గొన్నారు



# టూ వీలర్స్ మెకానిక్స్‌కు అండగా ఉంటా

-ఎమ్మెల్యే ఇంటూరి

-కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవంలో ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు,
కందుకూరు పట్టణంలోని ఇస్లాంపేట, షాదీఖానా నందు కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెకానికల్ సంక్షేమానికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు..బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి తన మద్దతు ఉంటుందని మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ వద్దకు రావచ్చని తెలిపారు..బైక్ మెకానిక్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందించే స్వయం ఉపాధి పథకాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు..ప్రతి బైక్ మెకానిక్ సభ్యుడు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చే వెల్ఫేర్ కార్డు తీసుకోవాలని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు.. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా దురదృష్టవశాత్తు ఏదైనా అనుకోని ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే మీ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయం కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.కందుకూరు పట్టణంలో పేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే సందర్భంలో బైక్ మెకానిక్స్ సభ్యులు ఎవరికైనా ఇళ్ల స్థలం లేకుండా అర్హులైన వారికి తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాంబాబు, లేబర్ ఆఫీసర్ మేరీ సుజాత, రాష్ట్ర టూపర్ అసోసియేషన్ అధ్యక్షులు డి ధర్మా, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..



# చాగొల్లులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

## -వ్యవసాయ అధికారిణి బి. తిరుమల జ్యోతి

ఉలవపాడు, జనవరి:-8
ఉలవపాడు మండలం చాగొల్లు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించబడింది. చాగొల్లులో సుమారు 300 ఎకరాల్లో వరి సాగు చేయబడుతుంది కె ఎన్ ఎం 16 38 రకం 45 రోజులకే వెన్నుతీట గమనించడం జరిగింది.దీని నివారణకు ఒక బస్తా యూరియా మరియు అరబస్త ఫొటోస్ 400 గ్రాముల జిలేటెడ్ జింక్ ఎకరానికి వేయవలసిందిగా రైతులు సలహా ఇవ్వడం జరిగింది. వరి రైతులు పంట ఇన్సూరెన్స్ చేసుకొనుటకు గవర్నమెంట్ ఈ నెల 15 వరకు కూడా తేదీని పెంచింది కాబట్టి వరి వేసిన ప్రతి రైతు కూడా పంట ఇన్సూరెన్స్ చేయించుకోవాలని





రైతులు కోరుకుంటున్నాం. ఎకరానికి 168 రూపాయలు చెల్లించినచో 42 వేల రూపాయలకు క్రాప్ ఇన్సూరెన్స్ చేయబడుతుంది. ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సిన రైతులు వ్యవసాయ లేక ఉద్యానవన సహాయకుల్ని సంప్రదించగలరు. సంప్రదించగా వారికి ఈ పంట చేసి క్రాప్ఫోన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. అది తీసుకొని మీసేవ కేంద్రానికి వెళ్లినచో పంట ఇన్సూరెన్స్ చేయించుకోవచ్చును. ఈ కార్యక్రమం రైతుల ఉపయోగించుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్యాలయం నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. సింగయ్య మరియు వ్యవసాయ అధికారిణి, రైతులు పాల్గొనడం జరిగింది.

## తులసి ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.

కందుకూరు,
కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తులసి ఛానల్ క్యాలెండర్ ను బుధవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సమస్యల కోసం



న్యాయం జరిగేలా ముందుకు కొనసాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తులసి చానల్ రిపోర్టర్ కొంకావెంకటేశ్వర్లు టీవీ 95 రిపోర్టర్ వంశీ టిడిపి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెన్నా తీరం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు,
కందుకూరు నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ప్రముఖ దినపత్రిక పెన్నా తీరం క్యాలెండర్ ను బుధవారం కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రిక పాత్ర కీలకమైందని వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు



పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరు సురేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పొడపాటి నాగేశ్వరరావు, అత్తంటి శ్రీహరి నాయుడు, పొడపాటి మహేష్ మరియు ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు..

## కొండేపి ఏఎంసి చైర్మన్ రేసులో పెరికే లక్ష్మణ్ (బిజేపి)

కొండేపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో సంక్రాంతి పండుగ కానుకగా త్వరలో ఏర్పాటు చేయనున్న వ్యవసాయ మార్కెట్ కమిటీలలో భాగంగా ప్రకాశం జిల్లా , కొండేపి నియోజకవర్గం ఏఎంసీ చైర్మన్ పదవి బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పెరికే లక్ష్మణ్ ను వరించనున్నదని గుసగుసలు వినపడుతున్నాయి. 2024 మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఒంగోలు పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసినట్లుగా వారి దగ్గర మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.



# ఏ.కే.యూ వి.సి ప్రొఫెసర్ మూర్తిని కలిసిన ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్

ఒంగోలు,
నూతన సంవత్సర కార్యక్రమాలలో భాగంగా భారతీయ స్టేట్ బ్యాంకు ఒంగోలు రీజినల్ మేనేజర్ ఎస్.గున్నేశ్వర రావు మంగళవారం సాయింత్రం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తిని మర్యాద పూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు.స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ



ప్రాంగణంలో ఉన్న వి.సి ఛాంబర్ నందు ఆర్.ఎం. గుణ్ణేశ్వర్ రావుతో బాటు ఎస్.బి. ఐ ఒంగోలు ఆర్.ఎం.సి.ఏ. సునీల్ కుమార్, విశ్రాంత బ్యాంకు ఉద్యోగి జానకిరామయ్య తదితరులు తమ సిబ్బందితో కలిసి వి.సి ప్రొఫెసర్ మూర్తికి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేయడం తోబాటుగా బ్యాంకు డైరీ,క్యాలెండర్లు గౌరవ పూర్వకంగా ఉపకులపతి ప్రొఫెసర్ మూర్తికి అందజేశారు.వీరితో పాటు ఆంధ్రకేసరి యూనివర్శిటీ పరిధిలో గుర్తింపు పొందిన పలు కళాశాలల యాజమాన్యాలు, ప్రధానాచార్యులు ఆయనను కలుసుకొని మర్యాద పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# భూకబ్జాదారునిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత

తర్లుపాడు,
మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం వద్ద తహసీల్దార్ యూ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు నిర్వహించి అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గత వైసిపి ప్రభుత్వం లో జరిగిన భూ అక్రమాలపై తాసిల్దార్ కు వైసీపీ నాయకులు కబ్జా చేసిన భూములను వెంటనే తిరిగి అసలైన రైతులకు ఇప్పించాలని గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ఈ కబ్జాదారుల నుండి భూమిని కాపాడి నిజమైన రైతులకు ఇప్పించాలని తహసీల్దార్ కు రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించారు.తర్లుపాడు గ్రామానికి చెందిన పోలేబోయిన వెంకటేశ్వర్లు తర్లుపాడు మండలం లో చెన్నారెడ్డి పల్లి, కారుమానుపల్లి, మంగళకుంట గ్రామాలలో 100 ఎకరాలకు పైగా అవుక తోవకలకు పాల్పడుతూ వారి కుటుంబ సభ్యులు బంధువుల పేర్ల మీదకు భూములను బధలాయించి అక్రమంగా ఆన్లైన్ చేసుకున్నాడని అధికారులు ఈ విషయంపై




న్యాయ విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని తర్లుపాడు టిడిపి నాయకులు కోరారు. తక్షణమే అధికారులు విచారణ జరిపి భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోని పేదలకు ఇవ్వాలని రైతు సంఘం నాయకుడు పాపిరెడ్డి డిమాండ్ చేశారు.తర్లుపాడు గ్రామం లోని హిందూ స్మశాన వాటికకు జవ్వాజి జనార్ధన్,ఎస్ సి స్మశాన వాటికకు హద్దులు చూపించాలని జాన్ బనియన్ వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో ఈ. చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు గోసు వెంకటేశ్వర్లు, భూత్ కమిటీ అధ్యక్షులు షేక్ ఖాసీం వలి, కుందురు చిన్నకాసిరెడ్డి, కాళంగి చిన్న శ్రీను,రైతులు తదితరులు పాల్గొన్నారు.




# పింక్‌లో అందాల రాశి జోరు

దాంతో బాలీవుడ్ వైపు ఈ అమ్మడు చూస్తుందా అనే టాక్ వినిపిస్తుంది. అందాల రాశి సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. తెలుగు ప్రేక్షకులకు ఊహలు గుసగుసలాడే సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. తక్కువ సమయంలోనే మంచి సినిమాల్లో, యంగ్ స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకున్న ముద్దుగుమ్మ తెలుగుతో పాటు తమిళ్, హిందీ భాషల్లోనూ నటించడం జరిగింది. ఈ మధ్య కాలంలో తెలుగులో కంటే ఎక్కువగా తమిళ్, హిందీ భాషల్లో నటించేందుకు ఆసక్తి చూపిస్తోంది. టాలీవుడ్‌లో ఎన్నాళ్లు చేసినా ఆశించిన స్థాయిలో పెద్ద ఆఫర్లు రావడం లేదు. దాంతో బాలీవుడ్ వైపు ఈ అమ్మడు చూస్తుందా అనే టాక్ వినిపిస్తుంది. అందాల రాశి సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. తాజాగా పిక్ డ్రెస్‌లో తన అందాన్ని చూపించడం ద్వారా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నడుము అందం చూపిస్తూ క్లీ వేజ్ షో తో చూపు తిప్పనివ్వని ఈ అమ్మడి ఫోటోలకు మంచి స్పందన దక్కింది. రెగ్యులర్‌గా రాశి ఖన్నా సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అయితే ఈసారి అంతకు మించి అందంగా ఈ అమ్మడి అందాలు ఉన్నాయంటూ అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నడుము అందం చూపించడం ద్వారా కవ్విస్తున్న రాశి ఖన్నా బాలీవుడ్‌లో మెల్ల మెల్లగా పాతుకు పోయేందుకు ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా షేర్ చేయాల్సిందిగా అభిమానులు కోరుకుంటున్నారు. గత సంవత్సరం బాలీవుడ్ మూవీ యోధతో పాటు తమిళ్ మూవీ అరణ్మయ్ 4 సినిమాలోనూ నటించింది. ఆ సినిమాలో తమన్నాతో సమానంగా అందాల ఆరబోత చేసి ప్రేక్షకులను మెప్పించింది. ఆ తర్వాత మరో హిందీ సినిమాతో ఏడాది చివర్లో వచ్చింది. హిందీలో ఇప్పటి వరకు కమర్షియల్‌గా పెద్ద హిట్ పడకున్నా ఈ ఏడాదిలోనూ రెండు మూడు సినిమాలు చేసే అవకాశాలు వచ్చాయి. అందులో ఒకటి రెండు సినిమాలు ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయ్యిందని తెలుస్తోంది. తెలుగులో ఇంతకు ముందు వరుసగా సినిమాలు చేసిన ఈ అమ్మడు ఈ మధ్య కాలంలో కాస్త తక్కువ సినిమాలు చేస్తుంది. టాలీవుడ్‌లో ప్రస్తుతం ఈ అమ్మడు ఒకే ఒక్క సినిమా చేస్తుంది. ఆ సినిమా షూటింగ్ పూర్తి కావడానికి మరికొంత సమయం పడుతుందని తెలుస్తోంది. ఇదే సమయంలో రాశి ఖన్నా తమిళ్‌తో పాటు హిందీలోనూ బిజీగా ఉంది. ముందు ముందు రాశి ఖన్నా నుంచి తెలుగు సినిమాలు వస్తాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంతో పోల్చితే రాశి ఖన్నాకు టాలీవుడ్‌లో క్రేజ్ తగ్గింది అనిపిస్తుంది. కానీ బాలీవుడ్‌లో వరుసగా ఒకటి రెండు సినిమాలు సక్సెస్ అయితే కచ్చితంగా రాశి ఖన్నాను మళ్లీ తెలుగు ఫిల్మ్ మేకర్స్ సంప్రదిస్తారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తెలుగులో రాశి ఖన్నా మళ్లీ బిజీ కావాలని కోరుకునే వారు చాలా మంది ఉన్నారు

# టైగర్స్ బ్యూటీ అందాన్ని చూశారా!

తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోల్లో పొట్టి నెక్కర్ వేసుకుని చూపు తిప్పుకోనివ్వడం లేదు. సోషల్ మీడియా ముద్దుగుమ్మలకు మంచి ప్లాట్ ఫామ్‌గా నిలుస్తుంది. ముఖ్యంగా హీరోయిన్‌గా ప్రయత్నాలు చేస్తున్న ముద్దుగుమ్మలకు తమ అందాలను చూపించేందుకు, తమ ప్రతిభను చూపించేందుకు మంచి ప్లాట్ ఫామ్‌గా నిలుస్తుంది. ఎంతో మంది ముద్దుగుమ్మలు కేవలం ఇన్‌స్టాగ్రామ్‌లో అందమైన ఫోటోలు, వీడియోలు షేర్ చేయడం ద్వారా హీరోయిన్స్‌గా పరిచయం అవుతున్నారు. ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న ఫౌజీ సినిమాలో నటిస్తున్న ముద్దుగుమ్మ సోషల్ మీడియా ద్వారా పరిచయం అయిన విషయం అందరికీ తెల్సిందే. అందుకే చాలా మంది సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందాల ఆరబోత చేస్తూ బ్రేక్ కోసం ఎదురు చూస్తున్నారు. అప్పట్లో మాదిరిగా ఒక్క ఛాన్స్ అంటూ స్టూడియోల చుట్టూ, నిర్మాతల చుట్టూ తిరగకుండా సోషల్ మీడియాలో తమ సత్తా చాటే విధంగా కంటెంట్ పోస్ట్ చేస్తే నిర్మాతలు వెతుక్కుంటూ వస్తారు. అందుకే చాలా మంది కొత్త హీరోయిన్స్, హీరోయిన్‌గా ఛాన్స్‌ల కోసం ఎదురు చూస్తున్న వారు ఇలా అంతా సోషల్ మీడియా ద్వారా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటారు. స్టార్ హీరోయిన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వారు తమ ఫోటోలతో ఫ్యాన్స్‌లో మరింతగా ఫాలోయింగ్ దక్కించుకుంటున్నారు. నటిగా ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో అడుగు పెడుతున్న ముద్దుగుమ్మ దేవియాని శర్మ. ఆ మధ్య వచ్చిన సేవ్ ది టైగర్స్ అనే కామెడీ వెబ్ సిరీస్‌లో కీలక పాత్రలో నటించింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటిగా కనిపించింది. హీరోయిన్‌గా ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తున్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందమైన బోటింగ్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. సేవ్ ది టైగర్ సినిమాలో చాలా పద్దతిగా కనిపించిన దేవియాని శర్మ సోషల్ మీడియాలో మాత్రం బాలీవుడ్ అందాల హీరోయిన్స్‌కి ఏమాత్రం తగ్గకుండా తన అందాన్ని చూపిస్తూ ఉంటుంది. %ూశ్రీంశీ =ఋుఐ% - యువ సంగీత సంచలనానికి రెహమాన్ విన్నపం! తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోల్లో పొట్టి నెక్కర్ వేసుకుని చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయి అందాల ఆరబోత కేవలం ఈ ముద్దుగుమ్మకే సాధ్యం అంటూ కొందరు



కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి అందాన్ని మరింతగా సోషల్ మీడియా ద్వారా ఫోటో షూట్స్ రూపంలో చూపిస్తే కచ్చితంగా ముందు ముందు అయినా ఆఫర్లు వరుసగా వస్తాయనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. నటిగా మంచి పేరును తెచ్చుకున్న ఈ అమ్మడు ముందు ముందు యంగ్ స్టార్ హీరోల దృష్టిని ఆకర్షించి సినిమా ఆఫర్లను దక్కించుకుంటుందేమో చూడాలి





# స్టన్నింగ్ జ్యోతి.. అందమే అసూయ పడేలా..

సీరియల్ లో జగతి మేడమ్ రోల్ లో కనిపించిన ఆమెకు ఫ్యాన్ బేస్ వేరే లెవెల్ లో ఉందనే చెప్పాలి. తక్కువ టైమ్ లో ఎక్కువ పాపులారిటీ సంపాదించుకున్న జ్యోతి.. జగతి మేడమ్.. అలియాస్ జ్యోతి పూర్వాజ్ గురించి తెలుగు బుల్లితెర ఆడియన్స్ లో తెలియని వారుండరని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. హైయెస్ట్ టాప్ రేటింగ్ తో కొన్నాళ్ల పాటు సీరియల్ ప్రపంచాన్ని ఏలిన గుప్పెడంత మనసు ద్వారా తెలుగు ప్రజలకు పరిచయమైంది కన్నడ బ్యూటీ జ్యోతి పూర్వాజ్. సీరియల్ లో జగతి మేడమ్ రోల్ లో కనిపించిన ఆమెకు ఫ్యాన్ బేస్ వేరే లెవెల్ లో ఉందనే చెప్పాలి. తక్కువ టైమ్ లో ఎక్కువ పాపులారిటీ సంపాదించుకున్న జ్యోతి.. అందం, అభినయంతో మెప్పించింది. అటు తల్లి పాత్రలో.. ఇటు టీచర్ రోల్ లో జీవించేసిందని చెప్పడంలో ఆలోచించక్కర్లేదేమో. అయితే సడెన్ గా ఆ సీరియల్ నుంచి తప్పుకున్న.. సినిమాలు, వెబ్ సిరీసులతో ఫుల్ బిజీగా మారిపోయింది. దర్శక నిర్మాత పూర్వాజ్.. ఆమెను సిల్వర్ స్క్రీన్ కు పరిచయం చేశారు! ఆ తర్వాత ఏ మాస్టర్ పీస్ మూవీ టైమ్ లో ప్రేమలో పడ్డి ఇద్దరూ పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. భర్త తీసిన శుక్ర, మాటరాని మౌనమిది చిత్రాల్లో కూడా నటించి మెప్పించింది జ్యోతి. ఇప్పుడు పలు సినిమాలతో బిజీగా ఉన్న అమ్మడు.. సోషల్ మీడియాలో చేసే సందడి మామూలుగా ఉండదు. ఎప్పటికప్పుడు ట్రెండీ డ్రెస్సుల్లో, పొట్టి బట్టల్లో వేరే లెవెల్ లో అందాలు ఆరోబోస్తుంటుంది. అలా రోజురోజుకూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్న ముద్దుగుమ్మ.. తన ఫ్యాన్స్ ను అస్సలు డిస్పాయింట్ చేయదనే చెప్పాలి. తాజాగా కిర్రాక్ పిక్ ను పోస్ట్ చేసిన జ్యోతి.. ఒక్కసారిగా అందరినీ ఫ్లాట్ చేసేసింది. తన గ్లామరస్ లుక్ తో మైండ్ బ్లాక్ చేసిన అమ్మడు.. మైమరపించే పోజు ఇచ్చిందనే చెప్పాలి. సోఫాలో కూర్చున్న బ్యూటీ.. మోడ్రన్ డ్రెస్ లో కనిపించగా.. అంతా ఫిదా. అయితే జ్యోతి అంద చందాలకు ఎవరైనా క్లీన్ బౌల్డ్ అవ్వకుండా ఉండరేమో. ప్రస్తుతం జ్యోతి పిక్ సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో వైరల్ అవుతోంది. బ్యూటిఫుల్ మేడమ్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అందమే అసూయ పడేలా ఉన్నారని చెబుతున్నారు. లైకులు కొడుతూ రచ్చ రచ్చ చేస్తున్నారు. మేడమ్ సర్ మేడమ్ అంతే అంటూ ఆకాశానికెత్తేస్తున్నారు.

# జాన్వీకి నిశ్చితార్థం.. తొందర్లోనే పెళ్లి?

అయితే ఈ వార్తలన్నీ వట్టి పుకార్లు మాత్రమేనని జాన్వీ అధికారిక టీమ్ ఖండించిందని ఇంతలోనే వార్తలు వచ్చాయి. హెడ్ లైన్స్ కోసం.. హెడ్డింగుల కోసం కొన్ని వార్తలు పుట్టుకొస్తున్నాయని విమర్శలొస్తున్నాయి. ఇప్పుడు అలాంటి ఒక వార్త వెబ్ లో వైరల్ గా షికార్ చేస్తోంది. ఈ వార్త సారాంశం జాన్వీ కపూర్ తన ప్రియుడు శిఖర్ పహారియాతో నిశ్చితార్థం చేసుకునేందుకు సిద్ధంగా ఉంది. కొత్త సంవత్సరం ప్రారంభంలో శిఖర్‌తో కలిసి జాన్వీ తిరుపతికి వెళ్లింది. అయితే ఈసారి విజిట్ కి ఒక ప్రత్యేకత ఉంది. స్వామివారి చెంత జాన్వీ-శిఖర్ పహారియాతో పాటు శిఖర్ మాతృమూర్తి (జాన్వీకి అత్త) కూడా ఉన్నారు. దీనర్థం సాధ్యమైనంత తొందర్లోనే ఈ జంటకు పెళ్లవుతుంది. నిశ్చితార్థం గురించి తొందర్లోనే ప్రకటించే అవకాశం ఉందని ఒక సెక్షన్ మీడియా గుసగుసల్ని వైరల్ చేసింది. అయితే ఈ వార్తలన్నీ వట్టి పుకార్లు మాత్రమేనని జాన్వీ అధికారిక టీమ్ ఖండించిందని ఇంతలోనే వార్తలు వచ్చాయి. ఆసక్తికరంగా 2023 లోను ఈ తరహా పుకార్లు వచ్చాయి. అప్పుడు కూడా జాన్వీ-శిఖర్ జంట తిరుమలేశుని దర్శనానికి విచ్చేసింది. కానీ ఆ వార్త నిజం కాలేదు. ఇప్పుడు కూడా నిశ్చితార్థ వార్తలు కేవలం పుకార్ మాత్రమేనని నిర్ధారణ అయింది. ఇటీవలి కాలంలో కథానాయికలు చాలా తెలివిగా తమ బోయ్ ఫ్రెండ్స్ తో సెట్స్ లోకి వస్తున్నారు. ఒంటరిగా ఎక్కడికీ వెళ్లడం లేదు. షూటింగులకు వెళ్లినా.. లేదా కాఫీకి, రెస్టారెంట్ కి, మార్కెట్ కి ఎక్కడికి వెళ్లినా స్నేహితులను తోడు తీసుకుని వెళుతున్నారు. దీనివల్ల వారికి సెక్యూరిటీ ఉన్నారనే భరోసా ఉంటుంది. జాన్వీ కూడా చాలా తెలివిగా తన స్నేహితుడిని పబ్లిక్ కి పరిచయం చేసింది. జాన్వీలానే తన సోదరి ఖుషి కపూర్ కూడా ప్రియుడు వేదాంగ్ రైనా గురించి ఓపెన్ గానే ఉంది. ఇదంతా ఒక స్ట్రాటజీ అని నమ్మాల్సిన పరిస్థితి ఉంది. కెరీర్ ముఖ్యమా? పెళ్లి ముఖ్యమా? కెరీర్ కోసం పెళ్లిని కాదనుకుంది రష్మిక మందన్న. కన్నడ హీరో రక్షిత్ తో డేటింగ్, నిశ్చితార్థం వగైరా తెలిసిన వ్యవహారాలే. కేవలం కెరీర్ కోసం రష్మిక తన జీవితంలో కీలక ఘట్టాన్ని కూడా రద్దు చేసుకుంది. అయితే తాను అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవడంలో సత్తా చాటుకుంది. రష్మిక ఇప్పుడు దేశంలో పాన్ ఇండియన్ స్టార్. గోల్డెన్ లెగ్. ఏ ఇతర హీరోయిన్ కి లేనంత క్రేజ్ ఉంది. ఇప్పుడు జాన్వీ కపూర్ తన ప్రియుడితో పెళ్లి కోసం అద్భుతంగా షైన్ అవుతున్న కెరీర్ ని వదులుకుంటుందా? అన్న సందిగ్ధత అభిమానుల్లో ఉంది. హిందీలో యువతరం హీరోలతో నటిస్తున్న జాన్వీ కపూర్, టాలీవుడ్ లో ఏకంగా పాన్ ఇండియన్ స్టార్లు అయిన ఎన్టీఆర్, చరణ్ లతో నటిస్తోంది. ప్రభాస్, మహేష్, బన్ని వంటి పెద్ద స్టార్లతో నటించాలని కలలు కంటోంది. ఇలాంటి సమయంలో స్టార్ డమ్ ని కాదనుకుని పెళ్లి చేసుకుని లైఫ్ లో సెటిలైపోవాలని జాన్వీ భావిస్తోందా?

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918